కర్నూలు । నంద్యాల
వార్త
26 జనవరి 2023 గురువారం పేజీలు 4





# ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధం ఎంతో ముఖ్యం




**నంద్యాల, జనవరి 25, ప్రభాతవార్త:** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని నంద్యాల జిల్లా కలెక్టరు కారా ్యలయంలో ఓటర్ల దినోత్సవ వేడుకల బుధవారం ఘనంగా నిర్వహించారు. జాయింట్ కలెక్టరు నిశాంతి, డిఆర్వో పుల్లయ్య, నంద్యాల నియోజకవర్గ ఇన్‌చార్జీ అనురాధల సమక్షంలో యువతకు, వృద్దులకు ఓటు యొక్క విలువను గురించి తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో విలువ ఉంటుందని దీని ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన అవసరం ఎంతో ఉందని ప్రతిఒక్కరు ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని సూచించారు. 18, 19 సంవత ్సరాల వయసుగల వారు ప్రతిఒక్కరు ఓటుహక్కును కలిగి ఉండాలని వారు ఓటు నమోదు కార్యక్రమాన్ని చురుగ్గా చేపట్టాలని సూచించారు. ఓటుహక్కును అన్‌లైన్ ప్రతిఒక్కరు తమ మొబైల్ నందు కూడ పరిశీలించుకోవచ్చని తెలిపారు. ఓటర్లందరి చేత ఓటర్ల దినోత్సవం సందర ్భంగా ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాలతో పాటు గిరిజన, ఎస్సీ, ఎస్టీ వారికి కూడ ఓటు హక్కు ఉంటుందని వాటి ప్రాముఖ్యతను తెలియజేసి ప్రతిఒక్కరు ఓటర్లుగా నమోదుచేయాలని బిఎల్ఓలకు సూచించారు. నూతనంగా ఓటు హక్కును పొందగోరే వారు సంబంధిత ఫ్రోర్మాలో సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు. కలెక్టరు కారా ్యలయంలో నూతనంగా నమోదైన ఓటర్లకు ఓటరు కార్డులను అందజేశారు. ఈసందర ్భంగా వారికి ప్రతిఎన్నికల్లో నిర్భయంగా ఓటువేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పలువురు పాల్గొనా ్నరు.



ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా 1947 ఆగస్టు 15న బ్రిటీష్ పాలన నుంచి భారతదేశం విముక్తమై స్వతంత్ర దేశమైంది.. బ్రిటీష్ పార్లమెంట్ ఆమోదించిన 1947 భారత స్వాతంత్రం చట్టం కింద రాజ్యాంగ అధినేతగా 6వ జార్జి ప్రభువు, ఎర్ల్ మౌంట్ బాటన్ గవర్నర్ జనరల్ గానూ మనకు స్వాతంత్ర్యం సిద్ధించింది. మన దేశానికి స్వతంత్రంగా రాజ్యాంగం ఆనాటికి లేనందున 1935 భారతప్రభుత్వ చట్టం ఆధారంగా పాలన కొనసాగింది. దేశ రాజ్యాంగాన్ని రూపొందించేందుకు 1947 ఆగస్టు 28న రాజ్యాంగ నిర్మాణ కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీ అధ్యక్షులుగా బాబా సాహెబ్ అంబేద్కర్ బాధ్యతలు చేపట్టారు. దీంతో అంబేద్కర్ అన్ని దేశాలలోని రాజ్య పరిపాలన గురించి క్షుణ్ణంగా పరిశీలించి మన దేశ రాజ్యాంగ ముసాయిదను రాజ్యాంగ సభకు అంటే తాత్కాలిక పార్లమెంట్‌కు సమర్పించారు.. దీనిని దాదాపు రెండేళ్ల పాటు 308 మంది సభ్యులు విపులంగా చర్చించి, సవరణలు చేసి భారత రాజ్యాంగాన్ని తయారు చేసారు. దానిని ఇంగ్లీషు, హిందీ భాషలలో చేతిరాతతో తయారు చేసి 1950 జనవరి 24న అందరు పెద్దలు సంతకాలు చేసి ఖరారు చేసారు. అలా తయారైన రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజే "భారత గణతంత్ర" దినం 1950 జనవరి 26.. చారిత్రాత్మకంగా ఈ రోజుకు ఉన్న ప్రాముఖ్యం దృష్ట్యా జనవరి 26వ తేది గణతంత్ర దినంగా ఎంపిక చేసారు. భారత స్వాతంత్ర్యం పోరాటానికి నాయకత్వం వహించిన భారత జాతీయ కాంగ్రెస్ 1930లోనే పూర్ణ రాజ్య కోసం ప్రకటన చేసి ప్రతి సంవత్సరం జనవరి 26ను పూర్ణ స్వతంత్ర జయంతి దినోత్సవాన్ని జరపాలని జాతికి పిలుపునిచ్చిది.

కోసిగి,
ప్రభాతవార్త

• వివరాలు 2లో

## నేడు 73వ రిపబ్లిక్ డే..




## సంపూర్ణస్వరాజ్యం..
## గణతంత్ర దినం..!

## గణతంత్ర దినోత్సవ.. ఏర్పాట్ల పరిశీలిన

**నంద్యాల, జనవరి 25, ప్రభాతవార్త:** 74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్, ఎస్పీ రఘువీర్‌రెడ్డిలు బుధవారం సాయంత్రం పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టరు, ఎస్పీలు అధికారులు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. మైదానం డయాస్ బ్యాక్‌డ్రాప్, ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను ఆందంగా తీర్చిదిద్దాలని అదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులకు, జిల్లా అధికారులకు, సా ్వతంత్ర్య సమర యోధులకు సాధారణ ప్రజలకు సీట్లు కేటాయించాలని ఆర్డీఓ, తహాశీల్దార్‌లను అదేశించారు. అనంతరం వివిధ శాఖల ప్రగతిని చూపే శకటాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులచే దేశభక్తి పెంపొందించేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డిఇఓను అదేశించారు. వీరి వెంట అడిషనల్ ఎస్పీ రమణ, ఆర్డీఓ శ్రీనివాసులు, డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులున్నారు.



## 'రామ్‌కో మైనింగ్ పేలుళ్లతో పంటలు నష్టం ..'

- మైనింగ్‌కు అనుమతి లేకున్నా పేలుస్తున్నారంటున్న రైతులు
- చర్యలు తీసుకోవాలని రైతుల మొర ..





**కొలిమిగుండ్ల, జనవరి 25, ప్రభాతవార్త :** కొలిమిగుండ్ల మండలంలోని కల్వటాల పరిధిలో గల రామ్‌కో సిమెంటు పరిశ్రమ మైనింగ్ కారణంగా తమ పంటలు నాశనం అవుతున్నాయని కొలిమిగుండ్ల, కల్వటాల గ్రామానికి చెందిన పలువురు రైతులు వాపోతున్నారు. పరిశ్రమ సమీపంలోని సర్వే నెంబర్ 121,122, 123 తదితర ప్రాంతాల్లో రామ్‌కో పరిశ్రమ వారికి మైనింగ్ అనుమతులు లేకున్నా పెద్ద ఎత్తున భారీ పేలుళ్ల నిర్వహిస్తుండటంతో పంటలు దెబ్బ తింటున్నాయని, పంటలపై పెద్ద ఎత్తున దుమ్ము చేరుతుందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పుల్లయ్య, డీలర్ చెన్నారెడ్డి, రామేశ్వరరెడ్డి, రామ్మోహన్, రామక్రిష్ణ తదితరులు సాగు చేసిన చీని, మిరప తదితర పంటలు తీవ్రంగా దెబ్బతిని నష్ట పోయామని మీడియా ముందు వాపోయారు. ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని కోరారు. భారీ పేళుళ్ల కారణంగా భూమి పొరలు దెబ్బతిని బోర్లు పూడిపోయి ఎండి పోయో ప్రమాదం ఏర్పడిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షలాది రూపాయాలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన ప ంటలు పరిశ్రమ దుమ్ము, పేళుళ్ల కారణంగా నాశనం అవుతున్నాయని వాపోతున్నారు.

## పర్యాటక అభివృద్ధికి నోచుకోని సంఘమేశ్వరం



**కొత్తపల్లి, జనవరి 25, ప్రభాతవార్త:** ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన సంఘమేశ్వరంలో పర్యాటకులకు వసతులు కల్పించే అభివవృద్ధి పనులు చేపట్టక పోవడంపై సర్వత్ర విమర్శలు వెలువడుతున్నాయి. గత ప్రభుత్వ హాయాంలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో రూ.1.30కోట్లు వెచ్చించి రెస్టారెంట్ భవవనాన్ని నిర్మించారు. ఈ భవనం నుంచి పర్యాటకులు కృష్ణానది నల్లమల అటవీ అందాలను ఆస్వాధించేందుకు వీలుగా పెద్దపెద్ద గాజు పలకాలతో సుందరంగా నిర్మించారు. దీనిని కొన్ని రోజులు అద్దెకు సైతం ఇచ్చారు. ఆతర్వాత పర్యాటక శాఖ వారు పట్టించుకోక పోవడంతో నిరూపయోగంగా మారడంతో అది అసాంఘిక కార్యాకలాపాలకు నిలయంగా మారింది. భవనం అద్దాలు ధ్వంసం, బండలు పగిలిపోయి శిధిలావస్తకు చేరుకుంది. ఇప్పటికైన అధికారులు స్పంధించి భక్తులకు అనుకూలంగా భవన అభివృద్ధి పనులు చేపట్టాలని పలువురు కోరారు.



## ఓటుతోనే దేశ భవిష్యత్తు..

: 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటు నమోదు చేసుకోండి
: యువత ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలి : జిల్లా కలెక్టర్




**కర్నూలు, జనవరి, 25, ప్రభాతవార్త :** యువత చేతుల్లో దేశ భవిష్యత్తు ఉన్నందున 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు యువతకు పిలుపునిచ్చారు. కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో 13వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు, జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, డిఆర్ఓ నాగేశ్వర రావు, జిల్లా మరియు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వందేమాతరం గీతాన్ని ఆలపించారు. అనంతరం కేంద్ర ఎన్నికల ప్రధనాధికారి రాజీవ్ కుమార్ వీడియో సందేశాన్ని అందరూ తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని మాట్లడుతూ నూతనంగా ఓటు నమోదు చేసుకున్న విద్యార్థులు ఎంత మంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. ఓటు హక్కును సాధించుకోవడం కోసం ఎంతో మంది మహానుభావులు త్యాగం చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని యువత ఓటు హక్కును ఉపయోగించుకోవాలన్నారు. దేశ భవిష్యత్తును నిర్ణయించే అధికారం యువతకే ఉందన్నారు. అందరూ ఓటు హక్కును గుర్తు ఎరిగి మసులుకోవాలన్నారు. మన భవిష్యత్తు తీర్చిదిద్దే నాయకులను మనం ఎన్నుకోవాలన్నారు. అదే విధంగా ఓటు హక్కును బాధ్యతయుతంగా తీసుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ ఓటు కోసం ప్రతి భారతీయుడు నమోదు చేసుకోవడం కోసం సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని చెప్పట్టడం జరుగుతుందన్నారు. ఓటు నమోదును ఎప్పుడైనా చేసుకోవచ్చున్నారు. గతంలో జనవరి 1వ తేది నాటికి 18 సంవత్సరాలు పూర్తైన వారికి ఓటు నమోదుకు అవకాశం ఉండేదని, ఇప్పుడు ఆ విధానానికి స్వస్తి చెపుతూ సంవత్సరంలో 4 సార్లు అనగా జనవరి 1వ తేది, ఏప్రిల్ 1వ తేది, జూలై 1వ తేది, అక్టోబర్ 1వ తేది నాటి 18 సంవత్సరాలు పూర్తైన వారికి ఓటు నమోదుకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ప్రతి వెయ్యి మందికి ఒక పోలింగ్ స్టేషన్ చొప్పున కేటాయించడంతో పాటు ఓటింగ్ ఉదయం 8గం.లకు ప్రారంభమై సాయంత్రం 6గం.లకు ముగుస్తుందని యువతకు ఎన్నికల విధి విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి నాగేశ్వర రావు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 1950వ సంవత్సరం జనవరి 25వ తేదిన భారత ఎన్నికల సంఘం ఏర్పడిన తరువాత జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. కర్నూలు ఆర్డీఓ హరిప్రసాద్ అందరితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. అదే విధంగా యువ ఓటర్లు 8మందిని, సీనియర్ సిటిజెన్ లైన 6 మంది ఓటర్లను మరియు 7 మంది విభిన్న ప్రతిభావంతులను, అలాగే యువతకు ఎన్నికలపై ఎంత స్థాయి అవగాహన ఉందో తెలుసుకోవడానికి వ్రాత పోటీలలో సీనియర్ విభాగంలో 3, జూనియర్ విభాగంలో 3, ప్రసంగ పోటీలలో సీనియర్ విభాగంలో 3, జూనియర్ విభాగంలో గెలుపొందిన వారిని దుశాలువ మరియు జ్ఞాపికతో సన్మానించారు. అదే విధంగా వారి పరిధిలో ఉత్తమ సేవలను కనబరిచిన అధికారులైన జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, డిఆర్ఓ నాగేశ్వర రావు, కర్నూలు ఆర్డీఓ హరిప్రసాద్, కర్నూలు అర్బన్ ఎంఆర్ఓ ఐ.విజయశ్రీ, కల్లూరు ఎంఆర్ఓ టి.వి.రమేష్ బాబులను సన్మానించి అనంతరం అందరూ జిల్లా మరియు మండల స్థాయి అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావును దుశాలువ మరియు జ్ఞాపికతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ నాసర రెడ్డి, సెట్కూరు సిఈఓ పివి.రమణ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు శ్రీమతి విజయ, గూడూరు ఎంఆర్ఓ శివరాముడు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళీ, ఎన్నికల సిబ్బంది, బిట్స్, జి.పుల్లయ్య ఇంజనీరింగ్ విద్యార్థులు, ఉస్మానియా మరియు కెవిఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు,సచివాలయ,మండల పరిషత్ కార్యాలయ భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే..

- బనగానపల్లె ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం గురించి కలెక్టర్,డీఎంహెచ్‌ల దృష్టికి తీసుకువెళ్తాం
- పట్టణంలో ఎస్బీసీ నుండి జీఎం టాకీస్ వరకు రూ.8కోట్లతో రోడ్డు వెడల్పు కార్యక్రమం

**బనగానపల్లె, జనవరి25, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలో రూ. 2కోట్లతో స్టేట్ బ్యాంకు సీసీ రోడ్డు,రెండవ గ్రామ సచివాలయం,మండల పరిషత్ కార్యాలయ భవనాలను బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీలకు,కులాలకు,మతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని కేవలం నాలుగు రోడ్లు వేసినంత మాత్రాన అభివృద్ధి కాదని వారు తెలిపారు.గత టీడీపీ హయాంలో ఇక్కడి ఎమ్మెల్యే మండల పరిషత్ కార్యాలయం శిథిలావస్థకు చేరుకున్న కూడా నిర్మించలేకపోయిన ఘనత ఆయనకే దక్కిందని ఆయన చెప్పారు.బనగానపల్లె పట్టణంలో పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వడానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సిద్దంగా ఉన్నా వైసీపీకి ఎక్కడ మంచి పేరు వస్తుందోనని నా ్యయస్థానాలకు వెళ్లి అడ్డుపడ్డది మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి కాదా అని ఆయన విమర్శించారు.బనగానపల్లె నియోజకవర్గంలోని బనగానపల్లె పట్టణంలో రూ.22కోట్లతో వంద పడకల ఆసుపత్రి నిరా ్మణం జరుగుతుందని అలాగే అవుకు,కోవెలకుంట్ల పట్టణాల్లో కూడా ప్రభుత్వ వైద్యశాలల ఆధునీకరణ నిర్మాణం జరుగుతుందని అలాగే బనగానపల్లె



నియోజకవర్గంలో పీహెచ్‌సీ సెంటర్లన్నింటికి రూ.30లక్షల నుండి రూ.50లక్షల నిధులు మంజూరు చేయించడమే కాకుండా పీహెచ్ఈసీ సెంటర్లలో కూడా మౌలిక వసతులు కల్పించడానికి నిధులు మంజూరు చేయించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.అలాగే బనగానపల్లె పట్టణ ప్రజల సౌకర్యార్ధం రూ.1.20కోట్లతో నిధులు మంజూరు చేయించడం జరిగిందని త్వరలో షాదిఖానా నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.అలాగే మైనార్టీ సోదరుల స్మశానవాటిక ప్రహరి గోడల నిర్మాణానికి రూ.69లక్షల నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు.గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పండుగ సమయాలలో ప్రార్థనలు చేసుకునే ఈద్గాలకు కూడా ప్రహరి గోడ కూడా తన సొంత నిధులతో నిర్మించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి గ్రామాల్లోకి వెళ్లినప్పుడు దమ్ము,ధైర్యం ఉందా అభివృద్ధి చేశావా అభివృద్ధికి సవాల్ అనే రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తుండడంతో తాను కూడా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డికి సవాల్ విసురుతున్నానని అభివృద్ధి విషయంలో ఎక్కడైనా ఏ సెంటర్‌లోనైనా చర్చించడానికి తాను సిద్దంగా ఉన్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువ నాయకులు కాటసాని ఓబుళరెడ్డి,అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి,వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కాటసాని ప్రసాదరెడ్డి,మండల అధ్యక్షురాలు మానసవీణ,వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి,వైఎస్సార్‌సీపీ నాయకులు అబ్దుల్ ఖైర్,బనగానపల్లె మండల వైసీపీ కన్వీనర్ గుండం నాగేశ్వరరెడ్డి,అబ్దుల్ ఫైజ్,మంగవరపు లక్ష్మిదేవి,డాక్టర్ మహమ్మద్ హుస్సేన్,కుర్ణి సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ మెటికెల శ్యామలాదేవి,జెడ్పీటీసీ సుబ్బలక్ష్మమ్మ,బనగానపల్లె పట్టణ సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ,మార్కెట్‌యార్డు చైర్మన్ దీవెనమ్మ,ఎంపిడివో శివరామయ్య,తహసీల్దార్ రామకృష్ణ,పంచాయతీరాజ్ డీఈఈ నాగశ్రీనివాసులు,ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ఉమాకాంత్‌రెడ్డి,ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయికృష్ణ,పంచాయతీరాజ్ ఏఈ రమణ,మండల ఎంపిటిసిలు,మండల సర్పంచ్‌లు,ప్రజాప్రతినిధులు,కా ంట్రాక్టర్లు మద్దయ్య,కంబగిరి,వైసీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు..

**కర్నూలు, జనవరి, 25, ప్రభాతవార్త :** కర్నూలు నగరంలో 26వ తేది ఉదయం 9 గంటలకు స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు. 74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు.. అనంతరం ప్రత్యేక వాహనంలో పోలీసు సాయుధ దళాల పెరేడ్ పరిశీలన చేసి, పోలీసు సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరిస్తారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులకు సన్మానం, ప్రభుత్వ పథకాల శకటాల ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాల బహూకరణ, ప్రభుత్వ పథకాల స్టాల్స్ సందర్శన తదితర కార్యక్రమాలు ఉంటాయి.

## స్వాతంత్ర్య ఉద్యమస్ఫూర్తి ఉట్టిపడేలా

**నంద్యాల క్రైం, జనవరి 25, ప్రభాతవార్త:** శకటాలు, వివిధ శాఖల స్టాల్స్, సాంస్కృతిక కార్యక్రమాలతో స్వాతంత్ర్య ఉద ్యమసూ ్ఫర్తి ఉట్టిపడేలా ఉండే విధంగా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టరు మనజీర్‌జిలాని సామూన్, జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ప్రభుత్వ కళాశాల మైదానంలో జరగనున్న 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పరిశీలించారు. ఈసందర ్భంగా ఎస్పీ, కలెక్టరు మాట్లాడుతూ పోలీస్ పేరెడ్ మైదానంలో ఏర్పాట్ల సన్నదతపై మాక్ డ్రిల్ రిహర్సల్స్ పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమణ, ఎఆర్ అదనపు ఎస్పీ చంద్రబాబు, ఎఆర్ డిఎస్పీ సంకురయ్య, ఆర్ఐ పోతురాజులు పాల్గొన్నారు.



# భళా .. సుధాకరా... సభ హిట్టూ..

- మంత్రి ,కలెక్టర్, కాటసాని,కోట్ల హర్షలు దుమ్మా..
- జనం సాక్షిగా.. బయటపడ్డ విభేదాలు

**కోడుమూరు జనవరి 25, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం వచ్చి మూడున్నర ఏళ్ల పైబడినా ఇంత వరకూ గ్రామాలలో అభివృద్ధి పనులపై ఎలాంటి కదలికలు లేవనే చెప్పాలి. సంక్షేమ పథకాలపై జగనన్న బటన్ నొక్కే పని తప్ప అభివృద్ధి పనుల గురించి ఊసే త్తలేదనేది అందరికీ తెలిసిందే. దీంతో ఈ నియోజకవర్గంలో వైకాపా ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఒక పక్క ప్రతిపక్ష పార్టీల సైతం అధికార పార్టీపై ప్రతి రోజు ఏదో ఒక చోట ప్రభుత్వ పనితీరును ఎండగట్టుతున్న విషయం తెలిసిందే. ఇలాంటి తరుణంలో ఈ ప్రాంతంలో సుధీర్ఘ కాలం నుంచి ఇక్కడి ప్రజలకు ప్రధాన సమస్యగా మారిన కోడుమూరు, క్రిష్ణగిరి మండలాల ప్రజలకు మధ్యన ఉన్న హంద్రీ నది మార్గాన అనువైన రహదారి లేదు. ఈ రహదారిపై గత ఎన్నికల ముందు జగనన్న పాదయాత్ర నిర్వహించారు. అనాడు ఇక్కడి ప్రజలకు తాను అధికారంలోకి రాగానే హంద్రీపై వంతెనను నిర్మిస్తానని హామీచ్చిన విషయం తెలిసిందే. ఈ విషయంపై అనేక సార్లు స్థానిక శాసనన సభ్యుడు జరదొడ్డి సుధాకర్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకు పోయిన విషయం తెలిసిందే. ఎట్టకేలకు ఎమ్మెల్యే పట్టువదల కుండా వంతెన నిర్మాణానికి జగనన్న నుంచి గ్రీన్ సిగ్నల్ తీసుకొని నిధులను విడుదల చేయించుకొని భళరా .. సుధాకరా... అని ప్రజలతో జై కొట్టించుకున్నారని చెప్పవచ్చు. ఇలాంటి శుభ పరిణామాన్ని నియోజకవర్గ ప్రజలందరికీ తెలిసేలా ఎంతో ఆర్భాటంగా కోడుమూరు మండలం గోరంట్ల గ్రామంలో శంఖుస్థాపన,భహిరంగ సభను నిర్వహించారు. అంతే గాక ప్రతి నిత్యం వైకాపాపై విషపు ప్రకటనలు చేసే ప్రతిపక్షాలు నోళ్ల మూస్సేలా అభివృద్ధి అంటే ఇదేరా.. అని పించుకునే రీతిలో సభను ఏర్పాటు చేసుకున్నారు.

**జనం సాక్షిగా.. బయటపడ్డ విభేదాలు.... :** 70 ఏళ్ల నాటి నుంచి గడచిన ప్రభుత్వాలు చేయని అభివృద్ధి పనిని కోడుమూరు శాసన సభ్యుడు డాక్టర్ సుధాకర్ సాధించారు. ఈ కలను పది మందికి చాటి చెప్పేందుకు ఏర్పాటు చేసిన శంఖు స్థాపన,బహిరంగ సభల కార్యక్రమానికి వైకాపా మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి, జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు,పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, కర్నూలు నగర మేయర్ బివై రామయ్యల వంటి హేమా హేమీలు హాజరయ్యారు. అయితే నేతలు వంతెన నిర్మాణానికి శుంఖుస్థాపన చేశారు కానీ ఆ తరువాత ఈ కార్యక్రమాన్ని బహిరంగ సభ ద్వారా వైకాపా ప్రభుత్వ ఘనతను ప్రజలకు చాటే చెప్పేందుకు ఏర్పాటు చేసిన సభకు ఆ నేతలలో కొందరు దుమ్మా కొట్టారు. ఆ నేతలు సభకు రాక పోవడంతో సభలోని జనం అంతా వారి గురించే చర్చించుకోవడం గమనార్హం. ఇలా కావడానికి కోడుమూరు నియోజకవర్గంలో గత మూడేళ్ల నుంచి నలుగుతున్న వర్గపోరు రాజకీయాలు ఇంకా సమిసి పోలేదని తెలుస్తోంది. ఈ విభేదాలు నేడు సాక్షాత్తుగా జనం ముందు బయటపడటం కొసమెరపు. సభకు మంత్రి, నేతలు దుమ్మాకొడితే జిల్లా కలెక్టరైన సభలో ఎందుకు పాల్గొనలేదని ఇక్కడి జనం ప్రశ్నించుకున్నారు. ప్రభుత్వ పథకాల ఆవశ్యకత గురించి ప్రజలకు సభలో వివరించాల్సిన కలెక్టర్ సభకు రాక పోవడంతో ఇక్కడకు వచ్చిన ప్రజలను నిరాశపర్చారనే చెప్పాలి. ఏది ఎమైన నిన్న జరిగిన సభ సక్సెస్ అయినప్పటికీ సభ కార్యక్రమంలో జనం సాక్షిగా బయటబడ్డ వర్గ పోరు రాజకీయాలతో ఎమ్మెల్యే వర్గంలో కొంత అసంతృప్తికి లోనయ్యారనే విషయాలు వెలుగులోకి వచ్చాయి.

## సంపూర్ణ స్వరాజ్యం..గణతంత్ర దినం..

**తరువాయి...** స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణానికి రాజ్యాంగ సభకు పట్టిన కాలం 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు. రాజ్యాంగ సభ 11 సార్లు, 165 రోజుల పాటు సమావేశమైంది..ఇందులో 114 రోజులు రాజ్యాంగం రాయటానికే పట్టింది..భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26న సభలో ఆమోదించారు. 1950 జనవరి 24న సభ్యులు ఈ ప్రతిపై సంతకాలు పెట్టారు. ఇందులో మొత్తం 284 మంది సభ్యులు సంతకాలు చేసారు..1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. ఈ రోజున రాజ్యాంగ సభ రద్దయి, భారత్ తాత్కాలిక పార్లమెంట్‌గా మారింది. మనకు స్వాతంత్ర్యం వచ్చినా పాలన లేకపోవడంతో మనమే పాలన కొనసాగించే విధంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ నేతృత్వంలో స్వయం పరిపాలన సౌలభ్యం కోసం రాజ్యాంగాన్ని తయారు చేయడం జరిగింది.. మన రాజ్యాంగం జనవరి 26వ తేది ఉదయం 10:18 గంటలకు అమలులోకి వచ్చింది. ఆనాటి నుండి భారతదేశం 'సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర" రాజ్యంగా అవతరించబడింది. 1952లో జరిగిన మొదటి సాధారణ ఎన్నికల తరువాత కొత్త పార్లమెంట్ ఏర్పడే వరకు ఈ తాత్కాలిక పార్లమెంట్ ఉనికిలో ఉంది..ఇదే ప్రస్తుతం మనం జరుపుకుంటున్న 73వ రిపబ్లిక్ డే వేడుకలు..

## ముఖ్యమంత్రి గుండెల్లో వణుకు పుట్టిస్తున్న నారా లోకేష్ పాదయాత్ర

- తెదేపా సీనియర్ నాయకులు

**ఆదోని,జనవరి 25,ప్రభాతవార్త :** ఓటమి భయంతోనే జగన్ ప్రభుత్వం నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు ఆంక్షలు,ఆటంకాలు సృష్టిస్తోందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్లు మాన్వి దేవేంద్రప్ప,సూరం భాస్కర్‌రెడ్డి,మాజీ టిడిపి ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ,సాంబగల్ ఫకృద్దీన్, బసాపురం రామస్వామి,టిడిపి రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు,వడ్డెమాన్ గోపాల్‌లు విమర్శించారు. బుధవారం ఆయన ఇక్కడ లోకేష్ పాదయాత్ర ప్రభంజనంతో జగన్‌రెడ్డి అవినీతి కోటలు బద్దలవడం ఖాయమన్నారు. బందోబస్తు కల్పించాల్సిన పోలీసులు పాదయాత్రకు ఆంక్షలు విధించడమేంటని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో పాదయాత్ర చేసే హక్కు లేదా..?అని ప్రశ్నించారు. జగన్‌రెడ్డి అరాచక పాలనతో విసిగిపోయిన ప్రజలు లోకేష్ పాదయాత్ర కోసం ఎదురు చూస్తున్నారన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వ పాలన వైఫల్యాలను పాదయాత్రలో ప్రజలకు వివరిస్తామని టిడిపి నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా మాజీ కౌన్సిలర్ మల్లికార్జున,నారాయణపురం షేక్షావలి,బిటి శ్రీనివాసులు,గిరిధర్, శివయ్యస్వామి,నాయకులు పాల్గొన్నారు.

## భాదితుల పక్షాన సిపిఐ పోరుబాట

**హొళగుంద,జనవరి 25,ప్రభాతవార్త :** భాదితుల పక్షాన సిపిఐ పోరుబాట చేస్తుందని సిపిఐ నాయకులు కాలప్పాచారి,పెద్దహ్యాట మారెప్ప,రంగన్నలు అన్నారు. జగనన్న ఇంటి నిర్మాణానికి ఇస్తున్న రూ.1లక్ష80వేలను రూ.5లక్షలకు పెంచాలని,కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని,టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు తక్షణమే స్వాధీనం చేయాలని బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో హొళగుందలో జగనన్న కాలనీలో నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019జూలై 1న రాష్ట్రంలో 9024జగనన్న కాలనీలు నాలుగేళ్లలో 27లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ మొదటి విడత 2019ఆగస్టు 26నాటికి 15,03,810ఇళ్లు పూర్తి చేయడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇప్పటికైనా ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యుడు శ్రీరంగ,రైతుసంఘం నాయకుడు మౌలాసాబ్,సిపిఐ మల్లయ్య,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సుంకులమ్మ అవ్వ ఊరు దేవర

- అమ్మవారిని దర్శించుకున్న మంత్రి సోదరులు

**ఆస్పరి,జనవరి 25,ప్రభాతవార్త :** మండల పరిధిలోని యాటకల్లు గ్రామంలో సుంకులమ్మ అవ్వ ఊరుదేవర బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అర్థరాత్రి నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు,బలిదానం సమర్పించారు. తెల్లవారుజామున ఆలయ పూజారులు అమ్మవారికి ఆకుపూజ,కుంకుమార్చన,పంచామృతాభిషేకం, మహామంగళారతి తదితర పూజలు చేశారు. అనంతరం గ్రామంలో రెడ్డి మేటి కుంభోత్సవాన్ని మంజప్ప రెడ్డి ఇంటి నుండి కుంభాలను మేళతాళాల మధ్య ఊరేగింపుగా దేవాలయానికి తీసుకొచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అలాగే గ్రామంలో ఊరుదేవర సందర్భంగా గ్రామంలో దేవాలయాలను ప్రత్యేకంగా విద్యుత్‌దీపాలతో అలంకరించి దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండే గ్రామంలో సందడి నెలకొంది. ప్రతి ఇంటి నుండి కుంభోత్సవాన్ని సుంకులమ్మ అవ్వకు తీసుకెళ్లి పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. ఈ దేవర ఉత్సవాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఎస్ఐ వరప్రసాద్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

అమ్మవారిని దర్శించుకున్న మంత్రి సోదరులు : యాటకల్లులో దేవర ఉత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సోదరులు,దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,వైకాపా తాలుక ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామిలు సుంకులమ్మ అవ్వను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వైసిపి నాయకులు బాణసంచా పేలుస్తూ పూలతో మంత్రి సోదరులకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుధమ్మ, ఎంపిటిసి లక్ష్మీ,సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్,మండల కన్వీనర్ పెద్దయ్య, మాజీ మండల కన్వీనర్ రామాంజనేయులు,సొసైటీ సిఈఓ అశోక్,కోకన్వీనర్ పురుషోత్తమ్‌రెడ్డి,సర్పంచ్ హరికృష్ణ,నాయకులు బసవరాజు,ప్రకాష్,తిమ్మప్ప, పెద్దిరెడ్డి,శివ,సుధాకర్,సుధా,ఈరన్న,కౌలుట్లయ్య, రాజన్నగౌడ్,నాయుడు, అంజినేయ తదితరులు పాల్గొన్నారు.

## కురువ సామాజిక వర్గం ఐక్యమత్యంతో ముందుకెళ్లాలి..!

- హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్

**ఆలూరు,జనవరి 25,ప్రభాతవార్త :** కురువ సామాజిక వర్గం ఐక్యమత్యంతో ముందుకెళ్లాలని హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ అన్నారు. హిందూపురంలో ఎంపి గోరంట్ల మాధవ్ చేతుల మీదుగా మాదాసి-మాదారి కురువ పరిరక్షణ సమితి మరియు కనకశ్రీ యూత్ క్యాలెండర్లను ఎంపి గోరంట్ల మాధవ్ చేతుల మీదుగా అలాగే బుధవారం ఆలూరులో సిఐ ఈశ్వరయ్య చేతుల మీదుగా,కర్నూలులో రక్షా హాస్పిటల్ ఎండి నాగరాజు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపి గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ కురువలు ఆర్థికంగా,విద్య పరంగా,రాజకీయంగా ఎదగాలని మన సామాజిక వర్గానికి నావంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. అలాగే సంఘం గౌరవ వ్యవస్థాపక మాజీ అధ్యక్షులు ఎన్ మోహన్‌ప్రసాద్ మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో మన సామాజిక వర్గం అత్యధికంగా ఉందని మనం కూడా ఖచ్చితంగా రాబోయే ఎన్నికల్లో ఐక్యమత్యంతో ముందుకెళ్లాలని తెలిపారు. అనంతరం ఏపి మాదాసి-మాదారి కురువ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామమోహన్ మాట్లాడుతూ మనం కూడా అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలని ముఖ్యంగా ఆలూరు నియోజకవర్గంలో మన సామాజిక వర్గాన్ని చైతన్య పరచి ఐక్యమత్యంతో రాజకీయ చైతన్యం దిశగా ముందుకు తీసుకెళ్లాలన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి వెళ్లి కురువ సామాజిక వర్గాన్ని చైతన్య పరుస్తూ ముందుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హొళగుంద జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్ప, చింతకుంట వెంకటేష్,ఆలూరు తాలుక కన్వీనర్ కొడికె నాగరాజు,మండల కన్వీనర్ శ్రీనివాసులు,ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్,అరికెర గొర్రెల సంఘం అధ్యక్షుడు వెంకప్ప, గాదిలింగ,ఆలూరు లింగమూర్తి,కనకశ్రీ యూత్ నాయకులు ఎస్‌కె గిరి,సుధాకర్,పెద్దహ్యాట మల్లయ్య,నెరణికి రవిస్వామి,మహేష్,రమేష్,మరిమల్ల,పంపన్న,గాదిలింగప్ప,శంభులింగ, హుల్తెప్ప,లక్ష్మీనారాయణ, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 13వ జాతీయ ఓటరు దినోత్సవం

- 18ఏళ్ల నిండిన ప్రతిఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోండి : తహశీల్దార్ లక్ష్మీ నారాయణ

**చిప్పగిరి,జనవరి 25,ప్రభాతవార్త :** 18సం॥లు నిండిన ప్రతిపౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహశీల్దార్ లక్ష్మీనారాయణ తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన చిప్పగిరిలో తహశీల్దార్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో చిప్పగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ కూడలి వద్ద ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రజలందరు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రోత్సహించడం కోసమే భారత ప్రభుత్వం 2011లో జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రారంభించిందన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతిఒక్కరు పాల్గొనేలా చేయడమే ఈ జాతీయ ఓటర్ల దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశం భారతదేశం అని ఇలాంటి దేశంలో కొందరు ప్రజలు ఓటు వేయడానికి ముందుకు రావట్లేదని ఇంకొందరు ఓటు వేయడం నామూషీగా భావిస్తున్నారన్నారు. ఇలాంటి అర్హులైన ప్రజలందరు తమ ఓటును వినియోగించుకునేలా ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రతి ఏటా జనవరి 25న ఎన్నికల కమీషన్ జాతీయ ఓటర్ల దినోత్సవం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మల్లికార్జున,పాఠశాల హెచ్‌ఎం రఘునాథ్,సీనియర్ అసిస్టెంట్ మధుస్వామి,రెవెన్యూ కార్యదర్శి తిమ్మప్ప,ఉపాధ్యాయులు ఫరూక్, రంగనాయకులు,జానకి,కానిస్టేబుల్ చంద్ర,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు,వెండి పతకాలు

**పత్తికొండ,జనవరి 25,ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ బాలుర,బాలికల హైస్కూల్ నందు గత ఏడాది 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు విశ్రాంత ఉపాధ్యాయుడు చక్రాల రంగన్న జ్ఞాపకార్థం వారి కుమారుడు రంగనాథరాజు బంగారు,రజిత పథకాలను బహుకరించాలని నిర్ణయించుకుని బుధవారం మండల విద్యాధికారి మస్తాన్‌వలికి రెండు బంగారు పతకాలు,ఆరు రజిత పతకాలను విద్యార్థులకు అందచేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మస్తాన్‌వలి మాట్లాడుతూ ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడం మంచి పరిణామని అన్నారు. ఈ బంగారు,వెండి పతకాలను ఆయా పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నేడు గణతంత్ర దినోత్సవం సందర్భంగా బహుమతులు ప్రధానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రకాష్‌రెడ్డి,అబ్దుల్ రహిమాన్ తదితరులున్నారు.

## జర్నలిస్టులపై వృత్తి పన్ను తగదు

**హొళగుంద,జనవరి 25,ప్రభాతవార్త :** జర్నలిస్టులపై వృత్తి పన్ను తగదని ఏపియుడబ్ల్యుజె గౌరవ అధ్యక్షులు అమీర్‌సాబ్ అన్నారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ హుసేన్‌సాబ్‌కు వినతిపత్రం అందచేశారు. అక్రిడేషన్ కలిగిన ప్రతి జర్నలిస్టు వృత్తి పన్ను ఏడాదికి రూ.2500లు చొప్పున ఐదేళ్లకు గాను రూ.12500లు చెల్లించాలని వాణిజ్య పన్నుల శాఖల అధికారులు నోటీసులు జారీ చేశారని ఇది సరైంది కాదన్నారు. ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేసే జర్నలిస్టులపై వృత్తి పన్ను విధించడంతో అదనపు భారం పడుతుందని కావున దీనిపై వాణిజ్య శాఖ పునరాలోచించాలని వారు కోరారు. అలాగే జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో 60శాతం రాయితీ ఇప్పించాలని కోరారు. జిల్లాలో ఇళ్ల లేని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. స్పందించిన తహశీల్దార్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో వార్త ఆలూరు ఆర్‌సి ఇంచార్జ్ హెచ్ విరుపాక్షి,ఆంధ్రప్రభ విలేకరి మెహబూబ్ భాషా,ఆంధ్రజ్యోతి విలేకరి నాగరాజు,ఆంధ్రఅక్షర విలేకరి మహేష్‌గౌడ్,హొళగుంద వార్త విలేకరి ముదుస్సర్ తదితరులున్నారు.

## అప్రువల్ రాకపోవడంతో నిలిచిపోయిన రేషన్ బియ్యం స్టాక్..!

**పత్తికొండ,జనవరి 25,ప్రభాతవార్త :** అప్రువల్ రాకపోవడంతో పేదప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యం స్టాక్ గోడౌన్‌లో నిలిచిపోయింది. స్టాక్ వచ్చి రెండ్రోజులైనా ఇంతవరకు అప్రువల్ రాకపోవడంతో సివిల్ సప్లయ్ గోడౌన్ నుండి బియ్యం,చక్కెర,బ్యాళ్లు చౌకదుకాణాలకు సరఫరా కావడం లేదు. దీంతో సివిల్ సప్లయ్ గోడౌన్‌లో పత్తికొండ,దేవనకొండ,ఆస్పరి,తుగ్గలి,మద్దికెర మండలాల్లోని 190 చౌకదుకాణాలకు రేషన్ సరఫరా ఆగిపోయింది. సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో కార్డులకు అందించాల్సిన బియ్యం నిలిచిపోయాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవచూపి అప్రువల్ చేసి పేదలకు సరైన సమయానికి రేషన్ అందించాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకోండి

- సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

**ఆదోని రూరల్,జనవరి 25,ప్రభాతవార్త :** ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కపటి, నాగలాపురం గ్రామాల్లో వలసల నివారణ గురించి రైతులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ వలసలు నివారించడానికి మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా పని దినాలను పెంచి వారికి సరిపడా కూలీలను కూడా ప్రభుత్వం వెంటనే మంజూరు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గీతావాణి,ఏపిడి లోకేష్,రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివి పాఠశాల ఆకస్మిక తనిఖీ

**హొళగుంద,జనవరి 25,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలోని కస్తూరిబా బాలికల పాఠశాలను ఎంపిడిఓ దాసునాయక్,ఎంఈఓ ఈరన్నలు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో నాడు-నేడు పనుల్లో నాణ్యత లోపం ఉంటే కఠిన చర్యలు తప్పవన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాడు-నేడు పథకం ద్వారా విద్యార్థినీలకు మెరుగైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించాలన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు హెచ్‌ఎం స్పెషల్ క్లాసులు జరుపుతున్నారా..లేదా..అని విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా..లేదా..అని విద్యార్థులు,ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల రూపురేఖలు మారాయని కావున ప్రతి విద్యార్థిని బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. అలాగే పదిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు,కన్న తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం,ఉపాధ్యాయులు,విద్యార్థినీలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వైసిపి నాయకుడు మృతి

- నివాళులర్పించిన ప్రదీప్‌రెడ్డి

**మంత్రాలయం,జనవరి 25,ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పట్టణానికి చెందిన గుడికల్ అబ్రహం అనే వైసిపి నాయకుడు బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు.సమాచారం తెలుసుకున్న వైసిపి రాష్ట్ర యువజన నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి అబ్రహం మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు,మృతుని కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ప్రదీప్‌రెడ్డి హామీ ఇచ్చారు.వీరివెంట సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య,అశోక్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు కష్టపడి కాకుండ ఇష్టపడి చదవండి..!

- హెచ్‌ఎం తిరుమలరావు

**ఆలూరు రూరల్,జనవరి 25,ప్రభాతవార్త :** పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని,విద్యార్థులు కష్టపడి కాకుండ ఇష్టపడి చదవితేనే..భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని హెచ్‌ఎం తిరుమలరావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని మొలగవల్లి,అత్తి బెళగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రీన్యూపవర్ మేనేజర్ ఉదయ్, శ్రీనివాసులు చేతుల మీదుగా 400మంది విద్యార్థులకు బెడ్‌షీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు,విద్యార్థులకు, అన్ని వర్గాల వారికి సహాయం చేయడంలో రీన్యూపవర్ సంస్థ ముందువరుసలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

## రథసప్తమి వేడుకలకు సిద్దమవుతున్న శ్రీసూర్యనారాయణస్వామి ఆలయం

**నందికొట్కూరు,జనవరి 25,ప్రభాతవార్త:** ఈ నెల 28న జరిగే రతసప్తమి వేడుకలకు పట్టణంలోని కోటవీధిలో వెలసిన శ్రీఛాయాఉషా సమేత శ్రీసూర్యనారాయణస్వామి ఆలయంలో ముమ్మురంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. 28న ఉదయం స్వామివారి అభిషేకం 10గంటలకు కుంకుమార్చన, కళ్యాణ మహోత్సవం, మధ్యాహ్నం స్వామివారి తీర్థప్రసాదం, సాయంత్రం శ్రీఛాయాఉషా సమేత ఉత్సవమూర్తులు ఆశీనులు కాగా పురవీధుల గుండా రథోత్సవం ఊరేగింపు ఉంటుందని ఆలయ అర్చకులు చిత్తూరు సురేష్‌కుమార్ తెలిపారు.

## అంగన్‌వాడీలకు కనీస వేతనం ఇవ్వాలి

**ఆలూరు,జనవరి 25,ప్రభాతవార్త :** అంగన్‌వాడీలకు కనీస వేతనం ఇవ్వాలని కోరుతూ బుధవారం పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కూడలిలో అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు తాలుక నాయకులు నారాయణస్వామి మాట్లాడుతూ కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం మెనూ చార్జీలు పెంచాలని,హెల్పర్స్ ప్రమోషన్లకు వయో పరిమిత 50సం॥లు పెంచాలని, సుప్రీం కోర్టు తీర్పుప్రకారం గ్రాట్యువిటీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఐసిడిఎస్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ చౌదరికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి షాకీర్,అంగన్‌వాడి ఆయాలు పాల్గొన్నారు.

## ఓటరు దినోత్సవంపై విద్యార్థులతో ర్యాలీ

**హాలహర్వి,జనవరి 25,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హాలహర్విలో అధికారులు,హెచ్‌ఎం,ఉపాధ్యాయులు బుధవారం ఓటరు దినోత్సవంపై విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల హెచ్‌ఎం వెంకటరమణ,హుస్సేన్,ఆర్‌ఐ రామారావు,మహిళా శిశు సంరక్షక శాఖ అధికారి లావణ్య,విఆర్‌ఓ రామాంజనేయులు,గ్రామ సర్వేయర్ వీరాంజనేయులు పాల్గొన్నారు. జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల నుండి గ్రామ పురవీధుల గుండా విద్యార్థులతో కలిసి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కును ప్రతిఒక్కరు ఉపయోగించుకుని మంచి నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. అలాగే 18సం॥లు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేయించుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు కీలకం : తహశీల్దార్ రవి

**తుగ్గలి,జనవరి 25,ప్రభాతవార్త :** ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ఎంతో కీలకమైందని ప్రతిఒక్కరు ఓటు హక్కును వినియోగించుకుని మంచి ప్రజాస్వామ్య నాయకులను ఎన్నుకుని దేశాభివృద్ధికి పాటుపడాలని తుగ్గలి తహశీల్దార్ రవి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన తుగ్గలిలో భారత ఎన్నికల సంఘం 13వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఏఎస్ కళాశాల విద్యార్థులచే ర్యాలీని నిర్వహించి రైల్వే బ్రిడ్జి మూడు రోడ్ల కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి విద్యార్థులచే తహశీల్దార్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రవి మాట్లాడుతూ ఓటు హక్కు ఎంతో గొప్ప ఆయుధమని దాని విలువ ఎనలేనిదన్నారు. ఓటు ప్రజాస్వామ్యానికి పునాది అని ఎన్నికలు ఐదేళ్లకొక్కసారి వచ్చినా మన తలరాతలు..జీవితాలను..మార్చేవి మాత్రం ఎన్నికలే..అని మనం వేసే ఓటు మన భవిష్యత్తు రాబోయే తరాల మనుగడను నిర్ణయిస్తాయన్నారు. అందుకే ఓటు వజ్రాయుధమని 18ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొంది మంచి ప్రభుత్వాలను ఎన్నుకునేందుకు ఆయుధంగా వాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నిజాముద్దీన్,ఆర్‌ఐ సుధాకర్‌రెడ్డి, ఎంఈఓ రమా వెంకటేశ్వర్లు,హెచ్‌ఎం ఉమాదేవి,పంచాయతీ సెక్రటరీ రాజు, నాయక్,విఆర్‌ఓ రెహమాన్,బిఎల్‌ఓ వినోద్,ఎంపిటిసి రాజులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఓటు చైతన్యమే..రాజకీయ చైతన్యం..

- ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం..




**కోసిగి, జనవరి 25, ప్రభాతవార్త :** రాజ్యాంగంలో ప్రతి మనిషికి కల్పించిన మహా అద్భుత అవకాశం అనేది ఒక్క ఓటు అని, ఈ ఓటు చైతన్యంతోనే రాజకీయ చైతన్యం వస్తుందని తహశీల్దార్ రుద్రగౌడ్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవంలో భాగంగా బుధవారం స్థానిక బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో ఓటుపై కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామ పురవీధుల గుండా విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు..స్థానిక బస్టాండ్‌లో ప్రయాణికులకు ఓటుపై అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం ప్రజాస్వామ్య దేశమని, ఇందులో పరిపాలించే వారిని ప్రజలే ఎన్నుకుంటారని, ఇందుకోసమే ఓటు అనే ఆయుధాన్ని రాజ్యాంగా కల్పించిందన్నారు. అయితే ఐదేళ్ల కొక్కసారి జరిగే ఈ ఎన్నికల్లో నాయకులను, మంచి పాలకులను ఎన్నుకునేందుకు ఈ ఓటు వజ్రాయుధంగా పనిచేస్తుందన్నారు. ఈ ఓటు అనేది 18 ఏళ్ల వయస్సు వచ్చిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును పొందే అవకాశం ఉందని, ఈ ఓటు హక్కును పొందిన వారు నోటు కోసం ప్రాకులాడకుండా సరైన నాయకుడిని ఎన్నుకోవాలని, ప్రలోభాలకు లొంగకుండా ఓటుతో మంచి పాలకులను ఎన్నుకునే అవకాశం ఈ ఓటుతో ఏర్పడుతుందని వివరించారు. బాలికల, బాలుర ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలు, నీలకంఠ, కృష్ణమూర్తి, మేజరు గ్రామ సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ, సీనియర్ నాయకులు మాణిక్యరాజు, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ తిక్కాస్వామి, విఆర్‌ఓలు, పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## నారాలోకేష్ పాదయాత్రను విజయవంతం చేద్దాం

**ఆస్పరి, జనవరి 25,ప్రభాతవార్త :** తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి,నవ్యాంధ్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ పాదయాత్రను విజయవంతం చేద్దామని ఎంపిటిసి రహింతుల్లా,టిడిపి నాయకులు సతీష్‌కుమార్‌లు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక గాంధీ పార్కులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారాన్ని అడ్డం పెట్టుకుని రాష్ట్రంలో యువత,బావితరాలతో చెలగాటమాడుతుందన్నారు. ప్రజా సమస్యలను తుంగలో తొక్కి రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తున్నారన్నారు. ప్రజాసమస్యలపై ప్రత్యక్ష పోరాటం చేయాలని నిర్ణయించుకుని ఈ నెల 27న యువగళం పేరుతో రాష్ట్రమంతా తిరగాలని మహాపాదయాత్రకు శ్రీకారం చుట్టారన్నారు. అయితే అధికార పార్టీ కుతంత్రాలతో పాదయాత్రను నిలిపివేసేందుకు పూనుకున్నప్పటికీ వెనక్కి తగ్గలేదన్నారు. పాదయాత్రను రాష్ట్రమంతా విజయవంతం చేసేందుకు తెదేపా నాయకులు ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సోమశేఖర్,తెలుగు యువత మండల అధ్యక్షులు మారేష్,కన్వీనర్ రాఘవేంద్ర, అక్బర్,మహానంది తదితరులున్నారు.

## ఓటు హక్కు రాబోయే తరాల మనుగడ నిర్ణయిస్తుంది

**ఆలూరు, జనవరి 25,ప్రభాతవార్త :** ఓటు హక్కు రాబోయే తరాల మనుగడను నిర్ణయిస్తుందని తహశీల్దార్ మల్లికార్జున అన్నారు. బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జూనియర్ కళాశాల విద్యార్థులు,అధికారులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఓటు యొక్క ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శంకర్ ప్రసాద్,ఆర్ఐ బసవనగౌడ్,ఎంఈఓ కోమలాదేవిలు పాల్గొన్నారు.

## వాటర్ ఫైడ్ పథకం ద్వారా ఎస్‌సి కాలనీలో పైప్‌లైన్

- సర్పంచ్ మల్లికార్జున

**హాలహర్వి,జనవరి 25,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హాలహర్విలో ఎస్‌సి కాలనీలో వాటర్ ఫైడ్ పథకం ద్వారా తాగునీటి కోసం పైపులు వేయడం జరిగిందని సర్పంచ్ మల్లికార్జున అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని ఎస్‌సి కాలనీలో తాగునీటి సమస్య లేకుండ చూసేందుకు ముందస్తు జాగ్రత్తగా జెసిబి సాయంతో ఎంపిడిఓ కార్యాలయం నుండి ఎస్‌సి కాలనీ చివరి వరకు 100మీటర్ల పొడవు గల తాగునీటి పైప్‌లైన్లు వేశామన్నారు. ప్రజల కష్టాలను దృష్టిలో ఉంచుకుని పైప్‌లైన్‌లు వేయడం జరిగిందన్నారు. గ్రామంలో ఏవైన సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఓ వలి బేగ్,టెక్నికల్ అసిస్టెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ భవిషత్తును నిర్ణయించేది యువత ఓటు




**నందికొట్కూరు,జనవరి 25,ప్రభాతవార్త:** దేశ భవిషత్తును నిర్ణయించేది యువత ఓటు అని కావున ప్రతి యువత తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ డా.ఆర్.సునీత, తహసిల్దార్ రాజశేఖర్‌బాబు అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 11వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు ఓటు విలువను తెలియజేస్తూ మీ భవిషత్తు మీ చేతిలోనే ఉందని ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా మంచి నాయకుడుని ఎన్నుకోవాలని వారు తెలిపారు. అనంతరం జాతీయ ఓటర్ల దినోత్సవం పురష్కారించుకొని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. వకృత్వ మరియు వ్యాసరచన పోటీలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ డా.ఆర్.రఘుపతిరెడ్డి, అద్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై వృత్తి పన్ను వేయడం దారుణం

- ఏపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షుడు స్వరూప్ కుమార్

**ఆలూరు,జనవరి 25,ప్రభాతవార్త :** చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితాన్ని గడుపుతున్న జర్నలిస్టులపై వృత్తి పన్ను వేయడం దారుణమని ఏపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షుడు స్వరూప్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఏపియుడబ్ల్యుజె జిల్లా కమిటీ పిలుపుమేరకు ఆలూరు తాలుక ఏపియుడబ్ల్యుజె ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు విలేకర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వరూప్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ దుర్భర జీవితాన్ని గడుపుతున్న జర్నలిస్టులపై వృత్తి పన్ను వేయడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వృత్తి పన్నును వెంటనే ఎత్తివేయాలని వారు నినాదాలు చేసి వినతిపత్రాన్ని ఆర్ఐ బసవనగౌడ్‌కు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షులు చంద్రమోహన్,సహాయ కార్యదర్శి శ్రీధర్, నాయకులు గోపాల్,మోహన్‌రాజు, యశోద్‌కుమార్,నాగరాజు,వీరేష్, జగదీష్‌రెడ్డి, రామ్మోహన్,మునిస్వామి,కురుకుంద గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## శుద్ధమైన తాగునీరు అందించడమే లక్ష్యం

**హొళగుంద, జనవరి 25,ప్రభాతవార్త :** శుద్ధమైన తాగునీరు అందించడమే తమ లక్ష్యమని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ అన్నారు. బుధవారం ఎంపిడిఓ కార్యాలయం వెనుక ఉన్న ఫిల్టర్‌బెడ్‌లో బ్లీచింగ్‌పౌడర్ వేసి ఫ్లోరినేషన్ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్,సర్పంచ్ తనయుడు చలవాది పంపాపతిలు మాట్లాడుతూ గ్రామంలో శుద్ధమైన తాగునీరు అందించడమే తమ లక్ష్యమని అలాగే గ్రామంలో ఏవైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామంలో వీధిదీపాలు వేసి,డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తున్నామన్నారు. గ్రామంలో ఇంకా ఏవైన సమస్యలుంటే తమ దృష్టికి తేవాలన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థి సహాయం

**తుగ్గలి, జనవరి 25,ప్రభాతవార్త :** మండల పరిధిలోని రామలింగయ్య పల్లె గ్రామానికి చెందిన గంగారపు రంగన్న(52)అనే వ్యక్తి మృతిచెందడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకట్రాముడు,మాజీ వైస్ ఎంపిపి కొమ్ము వెంకటేష్, చెన్నంపల్లి సర్పంచ్ గౌరవ సలహాదారుడు వెంకటపతిలు మృతుడి భౌతికకాయానికి నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చి తనవంతు అంత్యక్రియల ఖర్చులకు రూ.7వేలు ఆర్థిక సహాయంను మృతుడి కుటుంబ సభ్యులకు అందచేయడం జరిగిందని తెలిపారు.టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎలక్టోరల్ అధికారిగా భార్గవ్ తేజ



**కర్నూలు మున్సిపల్, జనవరి 25, ప్రభాతవార్త:** జాతీయ ఎన్నికల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఓటర్ల నమోదులో భార్గవ్‌తేజ ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈసందర్భంగా ఉత్తమప్రతిభ కనబరిచిన బ్లాక్‌స్థాయి, నియోజకవర్గ, జిల్లాస్థాయి ఎలక్టోరల్ అధికారులకు ప్రభుత్వం అవార్డులు అందజేస్తుంది. కర్నూలు నియోజకవర్గ ఎన్నికల అధికారి, నగర పాలక సంస్థ కమిషనరు ఎ భార్గవ్‌తేజ, బ్లాక్‌స్థాయిలో కోడుమూరు పోలింగ్‌స్టేషన్ 143,172 బిఎల్‌ఓ రంగారావులు ఈ అవార్డులకు ఎంపికయినట్లు తెలిపారు. ఉత్తమ ఎన్నికల సాధన అవార్డు–2022 (బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు–2022) కోసం వీరిని ఎంపికచేసినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడలోని తుమ్మలపల్లిలోని ఎన్‌విడి ఫంక్షన్ హాలులో వారు ఈ అవార్డులు అందుకోనున్నారు.

## వస్తువుల నాణ్యత పై రాజీ పడవద్దు - బీఐఎస్

**బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ జేడీలు సుజాత, రామాకాంత్ సాగర్.**




**కర్నూలు, జనవరి, 25, ప్రభాతవార్త :** వస్తువుల నాణ్యత పై రాజీ పడవద్దు అని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ జాయింట్ డైరెక్టర్స్ సుజాత, రామాకాంత్ సాగర్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నందు వస్తూ నాణ్యత ప్రమాణాలపై బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) జాయింట్ డైరెక్టర్స్ సుజాత, రామాకాంత్ సాగర్ లు జిల్లా పౌర సరఫరా శాఖ అధికారి రాజా రఘువీర్ అధ్యక్షతన జిల్లా అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ జాయింట్ డైరెక్టర్స్ సుజాత, రామాకాంత్ సాగర్ లు మాట్లాడుతూ ఆజాది కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈరోజు కర్నూలు జిల్లాలోని జిల్లా స్థాయి అధికారులందరికీ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు నిత్యం కొనుగోలు చేసే వస్తువులు, సరుకుల విషయంలో ప్రమాణాలు ఉండాలని నిర్దేశిత ప్రమాణాలు లేకపోతే తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు వస్తువు పైన ఐఎస్ఐ ముద్ర ఉన్నదా అనేది గమనించాలని, వస్తువు యొక్క తయారీ వివరాలను తెలుసుకోవాలన్నారు భారతదేశంలో తయారే వస్తువులకు ఇండియన్ స్టాండర్డ్ నెంబర్స్ కూడా కేటాయించడం జరుగుతుందని ఏదైనా అనుమానం ఉంటే గూగుల్ సెర్చ్ చేసి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు అన్నారు అందులో కంపెనీ వివరాలు పూర్తిగా లభిస్తాయి అని తెలియజేశారు డిపార్ట్మెంట్ ల పరంగా కార్యాలయాలకు కొనుగోలు చేసే వస్తువుల పైన ఐఎస్ఐ ముద్ర ఉన్నదా నాణ్యమైన వస్తువ అని వస్తువులను పర్చేస్ చేస్తే బాగుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, విద్యాశాఖ, శిశు సంక్షేమ శాఖ, వైద్యం మరియు ఆరోగ్యం శాఖ, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఓటు వజ్రాయుధం లాంటిది : తహాశీల్దార్



**జూపాడు బంగ్లా, జనవరి 25 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధం లాంటిదని తహాశీల్ధార్ పుల్లయ్య యాదవ్ అన్నారు. మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని తహాశీల్దార్ కార్యాలయంలో 13 వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా తహాశీల్ధార్ ఓటర్ల ప్రతిజ్ఞ చదివి వినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐదేళ్లకోసారి జరిగే ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడం ద్వారా కోరుకున్న పాలనను తెచ్చుకోవచ్చున్నారు. మన తలరాతలను మార్చే నాయకులను ఎన్నుకోవచ్చున్నారు. సమర్ధవంతమైన నేతలను ఎన్నుకోవడం ద్వారా దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే అవకాశం లభిస్తుందన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందే అవకాశాన్ని భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. అర్హులైన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి పౌరుడు దీనిని పొందడం భాధ్యతగా గుర్తించాలన్నారు. మూడు నెలకోసారి యువతీ యువకులు ఓటుకు దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. ఈ కార్యాక్రమాన్ని ప్రణాళిక ప్రకారం పకడ్బందీగా నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్లు చంద్రశేఖర్, నాగన్న, ఆర్ఐ శ్రీరంగారెడ్డి, ఏఎస్ఓ హనుమంతు, సర్వేయర్ సుమతి తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ అంబులెన్స్ క్లినిక్ ప్రారంభం

**ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని ఆహ్వానిస్తున్న పశుసంవర్ధఖశాఖ ఏడీలు, పశువైద్యులు**



**బనగానపల్లె, జనవరి25, ప్రభాతవార్త:** పశు సంవర్ధకశాఖ సేవలు గడప వద్దకే చేరాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పశుసంవర్ధఖశాఖ అందించడం జరుగుతుంది. అందులో భాగంగా మొబైల్ అంబులెన్స్ క్లినిక్ సేవలను రాష్ట్ర ప్రభుత్వం అందించడం జరిగింది. అందులో భాగంగా డాక్టర్ వైఎస్సార్ సంచార పశుఆరోగ్య సేవ పథకం ద్వారా 1962నంబర్‌కు ఫోన్ చేస్తే ఇంటి వద్దకే వాహనం ద్వారా వచ్చి పశువైద్య శిబిరం ఏర్పాటుచేసి డాక్టర్లు వైద్యం అందించడం జరుగుతుందన్నారు. బనగానపల్లె నియోజకవర్గానికి మొదట మొబైల్ అంబులెన్స్ క్లినిక్ వాహనం బనగానపల్లె శాఖకు అందుబాటులోకి రావడం జరిగింది. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించి పశుసంవర్ధ శాఖ ద్వారా పాడి రైతులకు సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఇప్పుడు బనగానపల్లె నియోజకవర్గం సంజామల పరిధిలోని ఏరియా పశువైద్యశాల నూతన వాహనం అందుబాటులోకి రావడం జరుగుతుంది. ఈ మేరకు ఈనెల 26వ తేదిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించడం జరుగుతుందని సంజామల మండల పశుసంవర్ధకశాఖ ఏడీ మోహన్‌రావు తెలిపారు. ఈ మేరకు బనగానపల్లె మండలం పశుసంవర్ధఖ శాఖ ఏడీ మారుతి సకారామ్, సంజామల మండల పశుసంవర్ధకశాఖ ఏడీ మోహన్‌రావులు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని కలిసి మొబైల్ క్లినిక్ ప్రారంభవోత్సవానికి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశువైద్యులు బ్రహ్మానందరెడ్డి, రామ్‌కుమార్‌రెడ్డి, బైరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, చిన్నబాబు, శివానంద్, రఘు, బాలకృష్ణ, రమేష్, భారతిదేవి, ఐశ్వర్య, నాయక్, రాఘవేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# తీగల వంతెన కట్టితే దప్పిక తీరదు : పేరా,కామణి

**కోవెలకుంట్ల, జనవరి 25, ప్రభాతవార్త :** కృష్ణానదిపై తీగల వంతెన నిర్మిస్తే చూడానికి, అహ్లాదకరము ఉంటుందేమో కాని ప్రజల దప్పిక, రైతులు పంటలు పండించుకోవడానికి సాగు నీరు నిల్వ ఉండదని రాయలసీమ స్టీరింగ్ కమిటి సభ్యులు డాక్టరు పేరాశ్రీదరరెడ్డి కామనివేణుగోపాల్‌రెడ్డిలు అన్నారు. బుధవారము వారు డాక్టరు పేరా క్లీనిక్‌లో విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలుగు రాష్ట్రాలపై ఎంతో మక్కువతో కృష్ణానదిపై తీగల వంతెన నిర్మాణమునకు పూనుకోవడముతో రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు చేసుకున్న పుణ్యమని చెప్పారు. అయితే కృష్ణానది వల్ల రెండు తెలుగు రాష్ట్రాలకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. కాని ప్రతా ఏడాది వేలాది క్యూసెక్కుల నీరు వృదాగా సముద్రములో కలుస్తున్నదని చెప్పారు. గతంలో ఉన్న ముఖ్యమంత్రులు ఇక్కడి బ్యారేజి నిర్మాణము చేపట్టాలని ప్లాన్ కూడా వేశారు కాని సాద్యము కాలేదు. ఈ నదిపై కేంద్రము ప్రభుత్వం తీగల వంతెన నిర్మిస్తే పర్యాటక కేంద్రము మద్య దూరము నివారి ంచ వచ్చును కాని రెండు రాష్ట్రాల ప్రజలకు త్రాగు, సాగు నీరు అందదని చెప్పారు. ముఖ్యంగా ఈ చరాచర సృష్టిలో ప్రతి జీవికి దాహము వేస్తుంది అలాంటి తాగు నీరు లేక పోతే ఏ జీవి భూమి మీద బ్రతకము కష్టమని చెప్పారు. మనుషులు బ్రతికి ఉంటేనే కదా పర్యాటక కేంద్రాలను చూడాటానికి వచ్చేది. అందుకే తీగల వంతెన స్థానము బ్రిడ్జి కం బ్యారేజి నిర్మాణము చేపట్టితే రెండు రాష్ట్రాలకు ప్రయోజనము ఉంటుందని చెప్పారు. ముఖ్యంగా మన నిర్మించుకున్న అన్ని ప్రాజెక్టులో వేసవి కాలంలో పిట్టలు తాగడానికి చుక్క నీరు నిల్వ ఉండటము లేదన్నారు అదే బ్యారేజి నిర్మిస్తే సముద్రములో కలిసే నీటిని నిల్వ ఉంచుకోవడానికి అవకాశము ఉంటుందని చెప్పారు. ఎప్పుడో శ్రీబాగ్ ఒప్పందములో నిర్మిణము కావల్సిన కృష్ణా, పెన్నా ప్రాజెక్టుల నిర్మిణము కుట్రల వలన జరుగలేదనిఇప్పుడు కేంద్రము పుణ్యమా అంటు యాదృక్షికముగా నాడు శ్రీబాగ్ ఒప్పందములో కుదిరిన స్థలములోనే 167 జాతీయ రహదారి నిర్మిణములో బాగంగా కీస్నా నదిపై ఒక తీగల వంతెన నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతీసుకుందన్నారు. అందులో బాగంగా త్వరలో టెండర్లకు పిలువడానికి సిద్దంగా ఉందని చెప్పారు. ఈ టెండరు వేయడము గొప్ప



విలేకర్లతో మాట్లాడుతున్న పేరా, కామణి

విషయము కాదు కాని ఈ తీగల వంతెనకు బదులుగా బ్రిడ్జి కం బ్యారేజి నిర్మాణము చేపట్టాలని కేంద్ర జలవనరుల శాఖ మంత్రి నితిన్‌గడ్కిరీని మన రాయలసీమ స్టీరింగ కమిటి పెద్దలు మాజీ యంపి గంగుల ప్రతాపరెడ్డి కలువడము జరిగిందని చెప్పారు. దీనికి స్పందించిన మంత్రి రెండు తెలుగు రాష్ట్రాలనుండి మాకు వినతి పత్రాలు అందితే మీరు కోరుకున్న వాటిని నిర్మించ, డానికి ఎలాంటి అభ్యంతరము లేదని మాట ఇచ్చారని చెప్పారు. అందుకే ఈనెల 28న చలో సిద్దేశ్వరము కార్యక్రమము తలపెట్టామని చెప్పారు. ఈ అవకాశాన్ని మన తెలుగు రాష్ట్రాల సియంలు ఇద్దరు కలిసి తీగల వంతెనకు బదులుగా బ్రిడ్జి కం వంతెన నిర్మాణము కావాలని కేంద్రానికి లేఖలు వ్రాసి ఒప్పిస్తే నాటి శ్రీబాగ్ వడంబడిక నేరవర్చిన వారు అవుతారని చెప్పారు. దేశాన్ని పాలిస్తున్నారు కాబట్టి దేశలో రాయలసీమ తెలంగాణాలోని వెనుకబడిన జిల్లాలు కూడా బాగమే కాబట్టి ఈ జిల్లాల నీటి ఎద్దడిని శాశ్వముగా నివారించిన వారు అవుతారని చెప్పారు. ఎన్నో క్యూసెక్కుల నీరు సముద్రములో కలువడము కంటే రెండు రాష్ట్రాలో కోట్ల మంది దాహార్తి లక్షలాదతి మంది రైతు సాగు నీరు తీర్చడము మంచి కదా అన్నారు. అందుకు ఈనెల 28న తలపెట్టి చలో సిద్దేశ్వరము కార్యక్రమమునకు సీమ నాలుగు జిల్లాలోని రైతులు ప్రతి ఒక్కరు మత వంతు బాద్యతగా కదలి వస్తే కేంద్రానికి సీమలో బ్రిడ్జి కం బ్యారేజి అవసరము ఎంతో తెలుస్తుందని చెప్పారు.

# వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రం అప్పుల పాలైంది..!

**- ఆలూరు టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ**



ఇదేం ఖర్మ కార్యక్రమంలో పాల్గొన్న కోట్ల సుజాతమ్మ

**చిప్పగిరి, జనవరి 25, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెల జీతాలను కూడా సరిగా ఇవ్వలేని దయనీయ పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని ఆలూరు టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ విమర్శించారు. బుధవారం టిడిపి మండల కన్వినర్ లాయర్ షేక్షావలి ఆద్వర్యంలో నేమకల్లు, సంఘాల, కుందనగుర్తి గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్టానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమెకు నేమకల్లు, కుందనగుర్తి టిడిపి నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామాన్ని తిరిగి ప్రభుత్వంపై ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం అంటూ అప్పులు చేసి జగన్ మాత్రం తన సొంత ఖజానా నింపుకొని ప్రజలకు మోయలేని భారాన్ని మోపుతున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు అర్హత ఉన్న లబ్దిదారులు వెయ్యి మంది ఉన్న వారిలో కేవలం ఒక 300మందికి బటన్ నొక్కి నిధులను మంజూరు చేస్తున్నారన్నారు. కానీ ఆయన చెప్పుకోవడంలో అర్హత ఉన్న ప్రతిఒక్కరికి లబ్ది చేకూరుస్తున్నామని చెప్పుకుంటున్నారన్నారు. ప్రభుత్వం తప్పుల మీద తప్పులు చేస్తూ ముందుకెళ్తుందని ఇది మంచి పద్దతి కాదని మండిపడ్డారు. టిడిపి అధికారంలోకి వస్తే నేమకల్లు గ్రామంలో ఉన్న నీటిసమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మీనాక్షినాయుడు, సర్పంచ్ పురుషోత్తం, టిడిపి సీనియర్ నాయకులు రఘుప్రసాద్‌రెడ్డి, పాముల సన్నప్ప, మాజీ కన్వినర్ నగరడోన క్రిష్టప్ప, మాజీ ఎంపిటిసి భాస్కర్, తిమ్మయ్య, హంపయ్య, సతీష్, దౌల్తాపురం రామాంజనేయులు, ఉమాకాంత్, జయన్న తదితరులున్నారు.

## జలదుర్గం హస్టల్ వార్డెను సస్పెండ్ చేయాలి

**ప్యాపిలి జనవరి25(ప్రభాతవార్త):** దళిత గిరిజన విద్యార్థులపై వివక్షత చూపిస్తున్న జలదుర్గం సంక్షేమ వసతిగృహం వార్డెన్‌ను సస్పెండ్ చేయాలని ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు శివశంకర్, బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు విజయభాస్కర్‌లు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని జలదుర్గం గ్రామంలోని ఎస్సీ సాంఘిక సంక్షేమ వసతిగృహంలో విద్యార్థుల పోట్ట కోడుతున్నన వార్డెన్‌ను సస్పెండ్ చేయాలని కోరుతూ బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు మెను ప్రకారం ఆహారం ఇవ్వకుండ అరకోరగా పెడుతున్నారని, ప్రతిరోజు విద్యార్థులకు భోజనం తక్కువగా వస్తున్నదని పేర్కొన్నారు. గతంలో కూడ విషపూరితమైన ఆహారం తిని 60 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. హస్టలులో పనిచేస్తున్న వంటమనిషి విద్యార్థులను కులంపేరుతో దూషిస్తున్నారని, పిల్లలతోనే వంటలు చేయిస్తున్నారని విమర్శించారు. విద్యార్థుల పట్ల వివక్షతగా వ్యవహరిస్తున్న వార్డెన్‌ను, వంటమనిషిని సస్పెండ్ చేయాలని, లేనిపక్షంలో ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హస్టల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న విద్యార్థులు

## ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యుల తీరుపై ఎమ్మెల్యే అసంతృప్తి



**నందికొట్కూరు, జనవరి 25, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ల పనితీరు సరిగా లేదని ప్రజల నుండి ఆరోపణలు వస్తున్నాయని ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం డాక్టర్ రాయుడు అధ్యక్షతన జరిగిన వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశానికి చైర్మన్‌గా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు వృద్దులకు, వికలాంగులకు నిర్వహించే సదరన్ క్యాంపులో స్థానిక వైద్యులై ఉండికూడా మీరు చాల నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని, దీని వలన ఎంతో మంది అర్హులైన దివ్యాంగులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందలేక పోతున్నారని, అంతేకాక సదరన్ క్యాంపులో 60 నుండి 70 శాతం ఉన్న తాత్కాలిక సర్టిఫికెట్స్ ఎలా ఇస్తారని, శాశ్వత సర్టిఫికెట్లు ఇవ్వాలని, దీనిపై ఉన్నతాధికారులకు సదరన్ క్యాంప్ డాక్టర్లపై ఫిర్యాదు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే నూతన ఆస్పత్రి భవనానికి ర్యాంపు ఏర్పాటు చేయండి అందుకు నిధులు ఇస్తానని, త్వరలో ప్రారంభ మయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో డాక్టర్. ప్రవీణ్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ పి.కిషోర్, యం.పి.డి.ఓ. శోభారాణి, పట్టణ సి.ఐ.విజయబాస్కర్, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

## ఓటు అనేది ప్రజల చేతిలో వజ్రాయిదము

**కోవెలకుంట్ల, జనవరి 25, ప్రభాతవార్త :** మన దేశములో ఓటు అనేది ప్రజల చేతిలో వజ్రాయిదము లాంటిదని యంపిడిఓ మహమ్మద్‌దౌలా అన్నారు. ఓటరు దినోత్సవము పురస్కరించుకుని స్థానిక బాలికల ఉన్నత పాఠశాల్లో విద్యార్థీనీలతో కలసి యంపిడిఓ ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్బము పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. మన ఇండియాలో స్వాతంత్రము వచ్చినప్పడి నుండి ఓటు అనే వజ్రాయిదములాగా మారిందని చెప్పారు. కావున ఓటును ప్రతి ఒక్కరు సద్వినియోగ పరుచుకోవాలని చెప్పారు.



## వివాదస్పదంగా మారిన..హొళగుంద ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం..!

:- తీరుమార్చుకోని వైద్యులు, ఫార్మాసిస్టు



**హొళగుంద, జనవరి 25, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుంద ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం గత కొన్ని సంవత్సరాల నుండి వివాదస్పదంగా మారింది. ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యురాలు, ఫార్మాసిస్టు, సిబ్బంది మద్య సమన్వయం లేకపోవడంతో పలు వివాదాలకు దారితీస్తుంది. జిల్లా కేంద్రానికి 130కి.మీల దూరంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో ఇద్దరు వైద్యులు ఉన్నారు. అందులో ఒకరు విధులకు ఇప్పటివరకు హాజరుకాలేదు. ఆయనకు ఇష్టం వచ్చినప్పుడు చుట్టపుచూపుగా రావడం..పోవడం..ఆనవాయితీగా మారిందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంకో వైద్యురాలు, ఫార్మాసిస్టు, సిబ్బంది మద్య సమన్వయం లేకపోవడంతో పలుమార్లు ఆసుపత్రిలోనే వాగ్వివాదాలు జరిగిన విషయం పాఠకులకు విధితమే. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పెద్దపీఠ వేసిందన్నారు. అయితే ఆసుపత్రిలో వైద్యులు, ఫార్మాసిస్టు, సిబ్బంది అందరు సమిష్టిగా ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాల్సి ఉండగా అవేవీ పట్టకుండ ఇస్టారాజ్యంగా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలు పత్రికల్లో ఆసుపత్రిల్లో ఆసుపత్రి గురించి వార్తలు రావడంతో స్పందించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి బుధవారం హొళగుంద ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి విలేకర్లతో మాట్లాడుతూ జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ రామగిడ్డయ్య, సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశాల మేరకు ఆసుపత్రికి విచారణకు వచ్చినట్లు తెలిపారు. విచారణ చేసి ఉన్నతాధికారులకు నివేదికలు అందచేస్తామని పేర్కొన్నారు.




## డ్రిప్ పైపుల దొంగల అరెస్టు



**ప్యాపిలి జనవరి25(ప్రభాతవార్త):** రైతుల పోలాలల్లో డ్రిప్ పైపులను దోంగతనం చేస్తున్న దోంగలను అరెస్టు చేసినట్లు సిఐ శ్రీరాములు తెలిపారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో డ్రిప్ పైపుల దోంగతనాల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని గార్లదిన్నె సమీపంలో వాహనాల తనిఖీ చేస్తు ఒడగా డ్రిప్ పైపులను తరలిస్తున్న బోలేరా వాహనాన్ని స్వాధీనం చేసుకుని విచారించగా డ్రిప్ పైపుల దోంగతనాలు వెలుగులో వచ్చాయని వివరించారు. ప్యాపిలిలో రెండు ప్రాంతాలలో, జలదుర్గంలో మూడు ప్రాంతాలలో, డోన్ రూరల్‌లో ఒక ప్రాంతంలో ఓబులేష్, నరేష్, మంచూర్, సూర్య, ప్రకాష్, షఫి, మధు, ఉసేని, సురేంద్రతో పాటు మరో ఇద్దరు వ్యక్తులు కలిసి డ్రిప్ పైపులు దోంగతనాలు చేశారని పేర్కొన్నారు. సురేంద్ర అనే వ్యక్తి పరారులో ఉన్నారని, అతని కోసం గాలిస్తున్నామని, రెండున్నర లక్షల రూపాయల విలువచేసే డ్రిప్ పైపులను స్వాధీనం చేసుకున్నామని, అరెస్టు చేసిన నిందితులను కోర్టుకు హజరు పరుస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని, డ్రిప్ పైపుల దోంగలను చాకచక్యంగా పట్టుకున్న జలదుర్గం ఎస్సై నరేష్‌ను అభినందించారు.

## వేలంపాటలు నిర్వహించిన ఆలయ అధికారులు



**కౌతాళం, జనవరి25, ప్రభాతవార్త ;** మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామి దేవస్థానంలో బుధవాఅం జిల్లా అధికారి ఏసీ ఆదిశేషనాయుడు, ఆలయ అధికారి ఈఓ వాణి ఆధ్వర్యంలో దేవస్థానానికి సంబంధించిన ఆన్‌లైన్ టెండర్లు, బహిరంగ వేలాలను నిర్వహించారు. సీల్డ్ టెండర్లు నిర్వహించగా ప్రింటింగ్‌కు సంబంధించి ముగ్గురు సీల్డ్ టెండర్లు, వంట చెరుకు సరఫరా చేసేందుకు ఇద్దరు టెండర్ వేసుకున్నారు. ఎలక్ట్రికల్ సామాన్లు కోసం ముగ్గురు, సెల్ఫోన్‌లు, లగేజీలు కోసం ఇద్దరు టెండర్లు, ఐదు క్లాతింగ్ మెటీరియల్స్ కోసం ఇద్దరు టెండర్లు, పూలు మరియు పూలదండలు సరఫరా కోసం ఇద్దరు కలగలపు బియ్యం పోగు చేసుకునే హక్కునకు ఆన్‌లైన్‌లో ఇద్దరు వేసుకున్నారు. ప్లంబింగ్ టెండర్‌కు ఎవ్వరూ టెండర్ ఎవరూ తీసుకోలేదన్నారు. సులభ్ కాంప్లెక్స్ వేలంపాటకు ఆసక్తి చూపకపోవడంతో టెండర్ రద్దు అయ్యిందన్నారు. వంట చెరువుకు సరఫరా, సెల్‌ఫోన్, లగేజీ, క్లాతింగ్ మెటీరియల్స్, పూలు మరియు పూలదండలు సరఫరా, నాలుగు టెండర్లు రద్దు పరచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిటెండెంట్ మల్లికార్జున, ఆలయ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్, కిరణ్, ఆలయ స్బింది, పాటదారులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది ; తహసీల్దార్



**గడివేముల, జనవరి25, ప్రభాతవార్త ;** ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, ప్రతిఒక్కరు ఓటుహక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసులు సూచించారు. ఈ మేరకు బుధవారం తహసీల్దార్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత ఓటుహక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులతో కలిసి గ్రామంలోని కూడళ్లలో ఓటుహక్కు–మా జన్మహక్కు అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడానికి ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రతిఒక్కరూ తమ ఓటు నమోదు చేసుకోవడమేగాకుండా ఓటుహక్కును ఉపయోగించుకోవాలని కోరారు. ప్రజలకు ప్రజాస్వామ్యంపైన మరియు ఓటుహక్కు పైన అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యార్థులు మరియు అధ్యాపకులపైన ఉందన్నారు. డిప్యూటీ తహసీల్దార్ ఎల్ల సుబ్బయ్య, ఆర్ఐ శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణానికై భూమిపూజ

**కౌతాళం, జనవరి25, ప్రభాతవార్త ;** కౌతాళం గ్రామంలో నాడు–నేడు ప్రభుత్వ విభాగం కింద రూ.13 లక్షలు నిధులు మంజూరయ్యాయి. 13వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రం–9 ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సహకారంతో వైసీపీ మండల నాయకులు దేశయ్ ప్రహ్లాద్ ఆచారి బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రబుత్వం నాడు–నేడు పథకం ద్వారా ఇది వరకే పాఠశాలలను అభివృద్ధి చేసిందన్నారు. ఇప్పుడు అంగన్‌వాడీల నిర్మాణాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి వచ్చేలా కృషి చేస్తామన్నారు. ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి చొరవతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. అభివృద్ధి చేయడంలో ఎంఎల్ఏ ఎల్లప్పుడూ ముందుంటారని చెప్పారు. సర్పంచ్ పాల్‌దినకర్, ఉప సర్పంచ్ సక్కరి తిక్కయ్య, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, సత్యప్పస్వామి, మాజీ సర్పంచ్ అవతారం, హైస్కూల్ చైర్మన్ వడ్డే రామన్న, ఉమాపతి, సమ్మద్, వెంకోబా, ఈరన్న, రాజమహ్మద్, వార్డు మెంబర్ రామకృష్ణ, ఖాసీం, బాషా, వీరేష , సూపర్‌వైజర్ పి.గోవిందమ్మ, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ జ్యోతి, అంగన్‌వాడీ కేంద్రం సిబ్బంది, టీచర్లు జయమ్మ, ఖాసీంబి, రబికా, నాగమ్మ, లక్ష్మి, రేణుక, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ఆర్‌డిఓ ఆధ్వర్యంలో స్వచ్ఛందసంస్థల నిర్వాహకుల ప్రతిజ్ఞ



**డోన్, జనవరి 25, ప్రభాతవార్త :** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని రెవిన్యూ డివిజన్ కేంద్రమైన డోన్ పట్టణంలోని ఆర్‌డిఓ కార్యాలయంలో ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆర్‌డిఓ శ్రీనిరెడ్డి ఆధ్వర్యంలో రెవిన్యూ శాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. హాజరైన వివిధ స్వచ్ఛందసంస్థలకు చెందిన నిర్వాహకులతో ఆర్‌డిఓ ప్రతిజ్ఞ చేయించారు. సమగ్ర వినియోగదారుల సంక్షేమ సంస్థ అధ్యక్షులు రామక్రిష్ణారెడ్డి, వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షులు ఎఇ నాగరాజు, పెన్సనర్స్ అసోషియేషన్ నాయకులు హనీఫ్ తదితరులు హాజరైన ప్రతిజ్ఞా కార్యక్రమంలో అదికారులు తహశీల్దార్ శివరాం, విఆర్‌ఓలు సునీల్, రాజు, తదితర సిబ్బందిచేత ఆర్‌డిఓ ప్రతిజ్ఞను చేయించారు. భారత దేశ పౌరులుగా ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశప్రజాస్వామ్య సాంప్రదాయాలను స్వేచ్ఛాయిత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నెలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష తేడా లేకుండా వత్తిడిలకు ప్రభావితంకాకుండా ఎన్నికల్లో నిర్భయంతా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రమాణం చేస్తున్నామంటూ హాజరైన వారందరితో ఆర్‌డిఓ ప్రతిజ్ఞను చేయించారు.

## సకాలంలో డిడిలు చెల్లించడండి



**కోవెలకుంట్ల, జనవరి 25, ప్రభాతవార్త :** నిత్యావసర సరుకుల సరఫరాకు సకాలంలో డిడిలు చెల్లించి ప్రజలకు రేషన్ సరుకులు అందించాలని తహశీలుదారు పుష్పకుమారి చెప్పారు. బుదవారము స్థానిక రెవెన్యు కార్యాలయంలో నిత్యావసర డీలర్లతో తహశీలుదారు పుష్పకుమారి సమీక్ష నిర్వహించారు. ఈసందర్భముగా అమె మాట్లాడుతూ నేడు 25 తేది గురువారము బ్యాంకులు సెలవులు కావున డిడిలు చెల్లించడానికి నేడు చివరి రోజని చెప్పారు. కావున అందరు డిడిలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీలర్లు జగదీశ్వరరెడ్డి విశ్వనాదము, సుదాకరు, సుదాకరరెడ్డి, చిన్నకోపెర్ల జగదీశ్వరరెడ్డి ఇతర గ్రామాల డీలర్లు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్రను ఏవరు అడ్డుకోలేరు

లోకేష్ పాదయాత్రకు స్వాగతం పలికిన ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే



కడప దర్గాలో పీఠాధిపతితో దువ్వా చేయిస్తున్న దృశ్యం

**నంద్యాల, జనవరి 25, ప్రభాతవార్తః** టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యువ నాయకుడు నారా లోకేష్ పాదయా త్రను కుత్రలు, కుతంత్రాలు నడిపే శక్తులు ఏవి అడ్డుకోలేవని మాజీ మం త్రి, ఎమ్మెల్సీ ఎన్‌ఎండి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జీ భూమా బ్రహ్మానందరెడ్డిలు పేర్కొనా న్రు. బుధవారం నారా లోకేష్ పాదయాత్ర ప్రారంభం సందర్భంగా కడప అమీన్‌ఫీరా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలకు విచ్చేసిన నారా లోకేష్‌కు ఘనస్వాగతం పలికారు. మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శి మస్తాన్‌బాబా, నంద్యాల పార్లమెంటు నియోజకవర్గపు ఇన్‌చార్జీ ఎన్‌ఎండి ఫిరోజ్, టిడిపి బిసిసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గోవిందనాయుడుల అధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా దర్గా మతపెద్ద గురువు, దార్గ పీఠాధిపతి అరిపులా ్ల సాహెబ్ అధ్వర్యంలో దువా చేయించారు. 400 రోజుల్లో 4 వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసి పేద ప్రజలు పడుతున్న కష్టాలను నిరుద్యోగులు, యువత అనుభవిస్తున్న వేదనను పరిశీలించడానికి ఈపాదయాత్ర ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని ప్రజల అండదండలతో ఈకార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈప్రభుత్వంలో ఆర్టీసి చార్జీలు, విద్యుత్‌చార్జీలు పెంచి పేద ప్రజలపై పెనుభారం మోపారని వారి కష్టాలను చూసి చలించి యువగళం పేరుతో ఈ పాదయాత్ర చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈప్రజా కంతక పాలనను తరిమికొట్టేందుకు ప్రజలంతా ముందుకు వస్తున్నారని వారు పేర్కొన్నారు. కౌన్సిలర్లు మాబువలి, పిచ్చుక నాగార్జున, మణియార్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## నగర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా ప్రమీల



**కర్నూలు క్రైం, జనవరి 25, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ కర్నూలు నగర మహిళా విభాగం అధ్యక్షురాలుగా ఎస్ ప్రమీలను నియమించారు. ఆ మేరకు డిసిసి అధ్యక్షులు సుధాకర్ బాబు ఆమెకు నియామక పత్రం అందించారు. తాజాగా రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు పర్యటన లో ఈ విషయంపై చర్చ జరిగింది. ఆయన ఆదేశాలతో ప్రమీలను నగర మహిళా విభాగం అధ్యక్షురాలుగా నియమించారు. ప్రమీల గత 25 సంవత్సరాలుగా కర్నూలు నగరంలో వివిధ వర్గాలకు చెందిన మహిళల సమస్యలపై పోరాటం చేస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు. కాంగ్రెస్ పార్టీలో చాలా కాలంగా పనిచేస్తున్న ఆమెను నగర అధ్యక్షురాలుగా నియమించడంపై పలు మహిళా సంఘాలు హర్షం వ్యక్తం చేశారు. ఆమెకు ఉన్న మహిళ ఫాలోయింగ్ నేపథ్యంలో కర్నూలు నగరంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టే కార్యక్రమాలు విజయవంతం అవుతాయని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. తనకు నగర మహిళా అధ్యక్షురాలుగా అవకాశం ఇవ్వడం సంతోషంగా ఉందని... డిసిసి అధ్యక్షుడు సుధాకర్ బాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆమె వివరించారు.

## మీ ఆదరణనే జగనన్నకు కొండంత బలం : ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్

**నందికొట్కూరు, జనవరి 25, ప్రభాతవార్త:** మీ ఆదరణనే జగనన్నకు కొండంత బలమని ప్రజలనుద్దేశించి నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అన్నారు. బుధవారం పట్టణంలోని రెండవ సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకు స్తానికులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాల వలన వారు పొందిన లబ్దిని వివరిస్తూ సమస్యలు ఉంటే తెలపాలని అధికారులు అంతా మీ ముంగిటకు వచ్చారని తెలిపారు. కొంత మంది రైతులు పశుసంక్షేమ శాఖ అధికారులు స్పంధించడం లేదని, స్పందన కార్యక్రమంలో స్తానిక ప్రభుత్వ వైద్యులు నిర్లక్ష్యం వహిస్తున్నారని దీంతో పించన్ పొందలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సంభంధిత అధికారులతో చర్చించి పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవానికి న్యాయం చేయాలనే వాలెంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నదన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి కొంత ఇబ్బంది కరంగా ఉన్న ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నాడని, ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలలో ఎంత మాత్రం నిజంలేదన్నారు. జగనన్న కృషికి మీ అండదండలు, ఆశీర్వాదాలు ఉండాలని ఆయన కోరారు. ఈ



సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే

కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్లరబ్బానీ, తహసిల్దార్ రాజశేఖర్‌బాబు, మున్సిపల్ కమీషనర్ కిషోర్, మండల ఏఓ బి.శ్రావణి, మున్సిపల్ డి.ఇ.నాయబ్‌రసూలు, పట్టణ సి.ఐ. విజయబాస్కర్, రాష్ట్ర ఉర్దు అకాడమి డైరెక్టర్ అబ్దుల్ షుకూర్, సింగిల్ విండో చైర్మన్లు సగినేల ఉశేనయ్య, మద్దూరు హరిసరోత్తమరెడ్డి, వైకాపా నాయకులు దేశెట్టి శ్రీనువాసులు, రిటైర్డ్ ఎస్సై జాన్, కౌన్సిలర్ ధర్మారెడ్డి, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరిపోయిన ఇంటి వెలుగు...

- అమెరికాలో మృతిచెందిన ఆదోని విద్యార్థిని
- మరో నాలుగు నెలల్లో ఎంఎస్ పూర్తి
- ఆదోనికి రావాల్సిన జాహ్నవి..... రోడ్డు ప్రమాదంలో మృతి
- మరణవార్త విని కన్నీరుమున్నీరుగా విలపించిన కుటుంబ సభ్యులు
- మరో మూడు రోజుల్లో ఇండియాకు రానున్న జాహ్నవి మృతదేహం

**ఆదోనిటౌన్, జనవరి25, ప్రభాతవార్త ;** అమెరికాలో చదువు పూర్తి చేసుకుని ఉద్యోగంలో చేరి కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాల్సిన జాహ్నవి(23) అర్థాంతరంగా అసువులుబాసింది. తమ ఇంటి వెలుగు ఆరిపోయిందంటూ తల్లి, తాత, మామ కన్నీరుమున్నీరుగా విలపించారు. చూపరుల హృదయాలను కలిచివేసింది. పట్టణంలో డిగ్రీ వరకు పూర్తి చేసుకుని ఎంఎస్ చేయాలనే ఉద్దేశ్యంతో జాహ్నవి అమెరికాలో గత 2021 సంవత్సరంలో సియాటిల్ నగరంలో చేరింది. మగ పిల్లలు లేరన్న బెంగ లేకుండా తాత సూర్యబాబు ఆడపిల్లల కల నెరవేరాలని, ఉన్నతస్థాయిలో ఆడపిల్లలు ఉండాలని, ఆమె కోరిక మేరకు అప్పు చేసి అమెరికాలో చదివించారు. ఈ మేరకు తాత సూర్యబాబు, మామ శ్రీనివాసులు అందించిన సమాచారం ఇలా ఉంది. కౌతాళం మండలంలోని కుంబళూరు క్యాంపుకు చెందిన శ్రీకాంత్, విజయలక్ష్మి దంపతుల మొదటి కుమార్తె జాహ్నవి. ఆదోని పట్టణంలో జ్యోతిర్మయి డిగ్రీ కళాశాలలో డిగ్రీ వరకు చదివింది. ఎంఎస్ చేయాలని అమెరికాలోని సియాటిల్ నగరంలో రూ.60 లక్షలు ఖర్చు పెట్టి నార్త్ ఈస్టరన్ యూనివర్సిటీలో 2021 సంవత్సరంలో చేర్పించారు. రావడానికి, పోవడానికి గనాఆఊ రూ.10 లక్షలు ఖర్చు అయ్యి, మొత్తం రూ.70 లక్షలు అప్పుసొప్పు చేసి ఖర్చు చేశారు. నాలుగు నెలల్లో ఎంఎస్ పూర్తి చేసుకుని అక్కడే ఉద్యోగం సంపాదించి నెలకు రూ.5 లక్షలు జీతం వచ్చే అవకాశం ఉందన్నారు. అయితే ఎంఎస్ పూర్తి చేసుకుని కొన్ని రోజులు ఆదోనిలో ఉండి తిరిగి అమెరికాకు వెళ్లి ఉద్యోగంలో చేరి, అక్కడే స్థిరపడాలనే లక్ష్యంతో జాహ్నవి ఉండేదని చెప్పారు. నాలుగు నెలల్లో ఎంఎస్ పూర్తి అవుతుందని ఫోన్‌లో మాట్లాడినట్లు చెప్పారు. సియాటిల్‌లో కాలేజీ నుంచి రూమ్‌కు సోమవారం రాత్రి వస్తున్న సమయంలో రోడ్డును దాటుతుండగా సియాటిల్ పోలీస్ పెట్రోల్ వాహనం ఢీకొని వాహనం కింద చిక్కుకుని ఆమె



మృతిచెందిన జాహ్నవి (ఫైల్ ఫోటో)

మరణించిందని తెలిపారు. ఈ వార్త తమకు మంగళవారం ఉదయం 11 గంటలకు తెలియజేశారని, దీంతో జాహ్నవి తల్లి విజయలక్ష్మి కుమార్తె మరణవార్త వినగానే కుప్పకూలి పడిపోయిందన్నారు. ఇప్పటివరకు మంచంపైనే ఉందని, కన్నీరుమున్నీరుగా విలపించారు. నాలుగు నెలల్లో ఎంఎస్ పూర్తి చేసుకుని ఆదోనికి రానున్నదని, ఇంతలోనే ఇలాంటి దుర్ఘటన జరగడం బాధాకరమని వాపోయారు. మృతురాలి జాహ్నవి చెల్లెలు ఆదోని పట్టణంలో డిగ్రీ చదువుతోందని, తండ్రి కానిస్టేబుల్‌గా, తల్లి ఓ ప్రయివేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తుందన్నారు. మూడు రోజుల తర్వాత మన దేశానికి జాహ్నవి మృతదేహం వస్తుందని, అంత్యక్రియలు కౌతాళం మండలంలోని కుంబళూరు క్యాంపులో నిర్వహిస్తామని వారు తెలిపారు.

## అర్హులైతే చాలు ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే శిల్పా



సంక్షేమ పథకాల కరపత్రాలను లబ్దిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే శిల్పా

**నంద్యాల రూరల్, జనవరి 25, ప్రభాతవార్తః** అర్హులైతే చాలు ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే ప్రభుత్వం వైకాపా ప్రభుత్వమని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. నంద్యాల మండలంలోని కొత్తపల్లె గ్రామంలో 81వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బుధవారం ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ పథకాలను వివరిస్తు కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపథకం ద్వారా ఎంత మేర లబ్దిచేకూరుతుందో ప్రజలు అలోచించి రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని ఆయన కోరారు. వైయస్‌ఆర్ పింఛన్ కానుక, జగనన్న విద్యాదీవెన, వైయస్‌ఆర్ సున్నావడ్డీ, చేయూత వంటి పథకాలు ప్రతికుటుంబానికి ముఖ్యమం త్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని ప్రజలంతా ముఖ్యమంత్రికే అండగా ఉండాలని కోరారు. దేశంలోని ఏరాష్ట్రంలో ప్రజల సంక్షేమానికి అమలుచేయని పథకాలు నవరత్నాలుగా రూపొందించి వాటిని అమలుచేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పారదర్శక పాలన, అభివృద్ది సంక్షేమాన్ని అందిస్తున్న వైకాపా ప్రభుత్వాని ్న ప్రజలు ఆశీర్వదించి తిరిగి అధికారాని ్న అందించాలన్నారు. గడప గడపకు మనప్రభుత్వం దేశంలో అనేక రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని ప్రతిపక్ష పార్టీలు అనవసర రాద్ధాంతాలు చేస్తున్నాయని పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమమే తిరిగి అధికారంలోకి తీసుకువస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి, ఎంపిటిసి బొజ్జా హరినాథ్‌రెడ్డి, వైస్ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, వైకాపా నాయకులు నరేంద్రారెడ్డి, శరత్‌రెడ్డి, బాలవెంకట్‌రెడ్డి, కృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, మందా శ్రీనివాసరెడ్డి, బసవేశ్వరరెడ్డితో పాటు ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## మాకు ప్రజలతోనే పొత్తు వారే జెండా అజెండా - ఎమ్మెల్యే కాటసాని



**కోవెలకుంట్ల, జనవరి 25, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉన్న కోట్లాది ప్రజలతోనే మా నాయకుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి పొత్తని ప్రజలే మాకు జెండా అజెండాని యంయల్‌ఎ కాటసానిరామిరెడ్డి అన్నారు గడప గడపకు కార్యక్రమంలో బాగంగా నియోజక వర్గంలోని కోవెలకుంట్ల పట్టణంలో రెండవ రోజు కూడా 5వసచివాలయంల పర్యటించారు అక్కడి ప్రజలకు అడుగడుగున ప్రజలకు కాటసాని నీరాజము పలికారు. ప్రజలకు సుబీక్షంగా ఉంటే నాయకుడు వారి వద్దకు వస్తే ఘనస్వాతగము పలుకుతారు అలాంటదే ఇక్కడ జరుగుతుంది,. పార్టిలకు, కులాలకు మతాలకు అతీంగా నియోజక వర్గంలో ప్రతి పల్లె ప్రతి వీదిలో అందరికి సంక్షేమంతో పాటు అబివృద్ధి పలాలు అందుతున్నాయని కాబట్టే అయన ఏ పల్లెకు ఏవీదికి వెల్లిన ప్రజలకు ప్రబహ్మరథము పలుకుతున్నారు. అందులో బాగంగా రెండు రోజులు కూడా పట్టణంలోని యల్‌యం కాంపౌండు సా ్వమినగరు వీదులో పర్యటిస్తుంటే అక్కడి జనం కాటసాని నీరేజనము పలికారు. ఈకార్యక్రమంలో పట్టణ సర్పంచు మెట్ల సరళ, ఉపసర్పంచు సూర్యనారాయణరెడ్డి నాగార్జునరెడ్డి, యన్‌జిఓ సంఘం రాష్ట్ర మాజీ ఉపాద్యాక్షులు గువ్వల రామకృష్ణారెడ్డి, చిక్కెపల్లె ప్రసాదరెడ్డి యంపిడిఓ మహ్మద్‌దౌలా, వెలుగు ఎపియంయ గురుస్వామి, యస్ఐ వెంకటరెడ్డి అన్ని శాఖల అదికారులు పాల్గొన్నారు.

## యుద్దానికి సిద్దం కండి - ధర్మవరం సుబ్బారెడ్డి



**బేతంచెర్ల, జనవరి25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న రాక్షస పాలనకు చరమగీతం పాడేందుకు టీడీపీ శ్రేణులు సైనికుల్లా పోరాడే యుద్దానికి సిద్దం కావాలని డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మావరం సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని 7వ వార్డు నందు కాకర్ల తిరుమలేష్ చౌదరి, మండల కన్వీనర్ యల్ల నాగయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, మండల సమన్వయ కమిటీ అధ్యక్షులు ఉన్నం చంద్రశేఖర్, పట్టణ సమన్వయ కమిటీ అధ్యక్షులు ఉన్నం సుధాకర్, రాష్ట్ర ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి రవీంద్రనాయక్‌లతో కలిసి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ధర్మవరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ కొనసాగిస్తున్న రాక్షస పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలను సైతం సంసిద్దులను చేస్తూ టీడీపీని అధికారంలోకి తెచ్చేందుకు నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఆయన అన్నారు. అనంతరం ఇల్లిల్లు తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకుని రాష్ట్రంలో వైసీపీ పాలన ప్రారంభమైన నాటి నుండి ప్రజల జీవన స్థితిగతులు ఎలా ఉన్నాయో ఆలోచించండంటూ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఇలానే కొనసాగితే భవిష్యత్ తరాలు అంధకారంలో మునిగిపోతాయని ఇలాంటి రాక్షస పాలనకు 2024లో చరమగీతం పాడి అన్ని వర్గాల అభివృద్ధిని కాంక్షించే టీడీపీకి పట్టం కట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ ఎంపిటిసి జాకీరుల్లాబేగ్, నంద్యాల పార్లమెంట్ ఎస్సీఎల్ అధికార ప్రతినిధి రూబెన్, రాష్ట్ర క్రిస్టియన్ కమిటీ కార్యదర్శి మేకల నాగరాజు, కౌన్సిలర్లు రామాంజనేయులు, రామగోపాల్, బీసీసెల్ నాయకులు రాముడు, ఎస్సీ సెల్ గూటం శివ, నంద్యాల మధు, ఆవుల రామకృష్ణ, చింతకాయల విజయ్‌కుమార్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అయితే కౌన్సిలర్‌గా పోటీచేసిన అభ్యర్థి కార్యక్రమానికి హాజరుకాకపోవడం గమనార్హం.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం ; ఎమ్మెల్యే



**ఆదోనిలీగల్, జనవరి25, ప్రభాతవార్త ;** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేమయని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక 4వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొని వార్డులోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే కాలనీవాసుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుఉ్నారు. ఆప్యాయంగా అవ్వాతాత, అక్కాచెల్లమ్మ అంటూ పలకరించి పథకాలు వచ్చాయాలేదా, పథకాలు రాకుంటే తనకు తెలియజేయాని సూచించారు. ముందుగా ఎమ్మెల్యేకు వార్డు ప్రజలు పూల వర్షంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యేకు అభిమానులు శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. కాలనీలో సీసీ రోడ్లు, డ్రెయినేజీ సమస్య తీవ్రంగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి వార్డు ప్రజలు తీసుకొచ్చారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటికి నవరత్నాలు అందేలా చూస్తూ నిరుపేదలకు పథకాలను అందజేయడమే సీఎం ఉద్దేశ్యమన్నారు. ఎవరికి అందాయో లేదో తెలుసుకోవడానికే సీఎం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. అమ్మ ఒడి, ఆసరా, చేయూత, సున్నావడ్డీ, అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు, నాడు నేడు పనులు, విద్యాదీవెన, వసతి తదితర పథకాలను మూడేళ్లలోనే 90 శాతానికి పైగా ప్రవేశపెట్టి అందించిన ఘనత సీఎంకే దక్కిందన్నారు. 2024 ఎన్నికల్లో మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంను చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, ఆదోని పట్టణాధ్యక్షుడు దేవా, ఆయా కార్పొరేషన్ డైరెక్టర్లు రేణుక, మంజుల, అహ్మద్‌బాసా, మస్తాన్, సలీం,, అబ్దుల్‌సునర్, ఖాదర్, అక్బర్, ఉమామహేశ్వరి, మురళీరెడ్డి, కామాక్షి తిమ్మప్ప, సలీం, మస్తాన్, కౌన్సిలర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు, కామాక్షి తిమ్మప్ప,, శ్రీలక్ష్మి, ఫర్హాద్‌బాను, ఏజాస్‌మాలిక్, తాయన్న, బీటీ లక్ష్మన్న, గోవిందు, తాయన్న, లాలుబాషా, రహీం, ఆర్‌విబాబు, హరికృష్ణ, భవానీ, సంజీవ్, యల్లప్ప, చలపతి, చిన్న, శ్రీధర్, వేణు, కిషోర్, చాంద్‌బాషా, హరిదానం, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## చిరుతపులి కళేబరం లభ్యం..?



**వెల్దుర్తి, జనవరి25, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణ సమీపంలోని సుబ్బయ్యతాత ఆలయం వద్ద గల కొండల్లో చిరుతపులి కళేబరంను గుర్తించిన గొర్రెల కాపరులు పోలీసు అధికారులకు బుధవారం సమాచారం ఇచ్చారు. ఈ విషయం తెలుసుకున్న వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి, ఎఫ్‌బిఓ శకుంతల సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. అది నిజంగా చిరుతపులి కళేబరమా లేదా అనే కోణంలో వారు విచారిస్తున్నట్లు సమాచారం

## శ్రీమఠంలో ఘనంగా శ్రీ సుజయీంద్రతీర్థుల ఆరాధన వేడుకలు



**మంత్రాలయం, జనవరి 25, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో పూర్వపు పీఠాధిపతి అయిన శ్రీ సుజయీంద్రతీర్థుల ఆరాధన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి .శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా పీఠాధిపతి శ్రీ సుజయీంద్రతీర్థుల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బృందావనానికి పుష్పవృష్టి, మంగళ హారతి, రథపూజ తదితర పూజలు నిర్వహించారు. అనంతరం మహా పంచామృతాభిషేకం చేశారు. శ్రీమఠం ప్రాకారంలో అశేష భక్తుల మధ్య రథోత్సవం నిర్వహించారు. ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో భజన భక్తులు పాల్గొని శ్రీ రాఘవేంద్రస్వామి భక్తి గీతాలను ఆలపించారు. అనంతరం పండితులతో భక్తులకు ప్రవచనాలు అందించారు. ఈ వేడుకల్లో మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు, పండితులు, పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని పూజలు



**కర్నూలు న్యూసిటి, జనవరి 25, ప్రభాతవార్తః** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్ 27 నుంచి చేపట్టనున్న యువగళం పాదయాత్ర పూర్తిగా విజయవంతం కావాలని కోరుతూ టిడిపి పార్టీ అనుబంధ కమిటీల అధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా నారా లోకేష్ సంపూర్ణ ఆరోగ్యంతో, తన పాదయాత్ర సుఖంగా, సంతోషంగా నిరాటంకంగా నిరి ్వఘ్నంగా కొనసాగించి విజయవంతం కావాలని కోరుకున్నారు. ముందుగా నగరంలోని వినాయకుడి గుడి యందు టిఎన్‌టియుసి పార్లమెంటు అధ్యక్షులు నరసింహులు అధ్వర్యంలో వినాయకునికి, సాయిబాబావారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీకృష్ణ ఆలయం నందు కర్నూలు పార్లమెంటు బిసిసెల్ అధ్యక్షులు సత్రం రామకృష్ణుడు అధ్వర్యంలో శ్రీకృష్ణ భగవానుడి ఆశీస్సులతో పాదయాత్ర విజయవంతం కావాలని కోరుకున్నారు. కార్యక్రమానికి కర్నూలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు టిడిపి ఇన్‌చార్జీ టిజి భరత్ హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం వారు విలేఖరులతో మాట్లాడుతూ చదువుకున్న యువకులకు ఉద్యోగాలురాక, కనిపెంచి విద్యాబుద్దులు చెప్పించిన తల్లిదండ్రులకు చేదోడుగా ఉండలేని పరిస్థితి ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొందని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో యువతకు ధైర్యాన్నిచ్చి వారికి రానున్న రోజుల్లో ఉజ్వల భవిష్యత్తు కల్పించాలనే ఉద్దేశ్యంతో నారా లోకేష్ యుగళం పేరుతో పాదయాత్రకు పూనుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో సోమిశెట్టి నవీన్, టిఎన్‌టియుసి నాయకులు అశోక్‌కుమార్, నాగేష్, సుంకన్న, బి వి రమణ, రామకృష్ణ, శ్రీనివాసులు, రమేష్, బివి రమణ, నాగరాజు, శివకుమార్, బిసిసెల్ నాయకులు నందిమధు, శివరాజప్ప, పరమేష్, వెంకటేష్, సోఫిబేగ్, గున్నా మార్కు తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవాలను నిర్భయంగా ప్రచురించే పత్రికనే వార్తా దినపత్రిక

- పాఠకులు మెచ్చిన పత్రిక వార్తా దినపత్రిక



వార్తా దినపత్రిక క్యాలెండర్‌ను ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, హెడ్‌కానిస్టేబుల్ నాగార్జునుడు చేతులమీదుగా విడుదల



ఎంపీడీఓ విజయసింహారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్‌రెడ్డి చేతులమీదుగా వార్తా దినపత్రిక క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం



గడివేముల తహసీల్దార్ శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దార్ ఎల్ల సుబ్బయ్య, ఆర్ఐ శ్రీనివాసులు చేతులమీదుగా వార్తా దినపత్రిక క్యాలెండర్‌ను విడుదల

- వార్తా పత్రిక స్థానం ఎప్పటికీ పదిలమే

**గడివేముల, జనవరి25, ప్రభాతవార్త ;** వాస్తవాలను నిర్భయంగా ప్రచురించే పత్రికల్లో వార్తా దినపత్రిక కూడా ఒకటని, దినపత్రికల్లోకెల్లా జాతీయ పత్రిక అయిన వార్తా దినపత్రికకు పాఠకుల మదిలో సుస్థిరమైన స్థానం ఉందని, పాఠకులు మెచ్చిన పత్రిక వార్తా దినపత్రిక అని, ఎన్ని సంవత్సరాలు గడిచినా వార్తా పత్రిక స్థానం ఎప్పటికీ పదిలంగానే ఉంటుందని తహసీల్దార్ శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దార్ ఎల్ల సుబ్బయ్య, ఆర్ఐ శ్రీనివాసులు, ఎంపీడీఓ విజయసింహారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్‌రెడ్డి, ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, హెడ్‌కానిస్టేబుల్ నాగార్జునుడు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం వారివారి కార్యాలయాల్లో వార్తా దినపత్రిక సిబ్బంది సమక్షంలో నూతన సంవత్సర వార్తా దినపత్రిక క్యాలెండన్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం లాంటి ప్రజాస్వామ్య దేశంలో వార్తా పత్రికలు ముఖ్యపాత్రను పోషిస్తున్నాయన్నారు. వార్తా పత్రికలో ప్రచురితమయ్యే రాజకీయ, మత, సాంఘిక, సాంస్కృతిక, కళా వైజ్ఞానిక, వాణిజ్య, క్రీడా, వ్యవసాయ రంగాల్లో జరిగేటువంటి కథనాలు అద్భుతంగా ఉంటాయన్నారు. మంచి విషయం ఉన్న కథనాలు ప్రచురితమవడంతో పాఠకులకు విషయ పరిజ్ఞానం పెరుగుతుందన్నారు. అలాగే ప్రజాదరణ కూడా పత్రికకు పెరుగుతుందని చెప్పారు. ఎన్ని నూతన పత్రికలు వచ్చినా వార్తా పత్రిక స్థానం మాత్రం పదిలంగా ఉండిపోయిందన్నారు. పాఠకుల ఆదరణ ఎల్లప్పుడూ వార్తా దినపత్రికకు ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గడివేముల వార్తా దినపత్రిక రిపోర్టర్ ఈపూరి మహేష్‌బాబు పాల్గొన్నారు.